PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 37 | విజయవాడ, శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 | 8 + 8 పేజీలు : 5.50

Vol No | Vijayawada, Friday 6 September 2024 | Rs

అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ షో

- దులీప్ ట్రోఫీలో తొలి రోజు బౌలర్ల హవా..!
- ఇండియా-డి 164ఆలౌట్, ఇండియా-సి 91/4

8

ఊహించని విపత్తు

• రాష్ట్రానికి అండగా ఉంటాం • కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ • ముంపు ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడలో జలప్రళయం వచ్చిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటనలో భాగంగా విజయవాడ పరిసరప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేశారు. విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, ఎంపి పురంధేశ్వరి తదితరులతో చర్చించారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ నగరానికి ఊహించని విపత్తు వచ్చిపడిందని, ఈ కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని చెప్పారు. నష్టం అంచనావేయడం పూర్తయిన తరువాత వీలైనంత త్వరగా సాయం అందిస్తామని అన్నారు. ఒక్కరోజులో 40 సెంటీమీటర్ల వర్షం కురవడం, బుడమేరు కట్ట తెగడంతో విజయవాడలో జలప్రళయం వచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో బుడమేరు కట్టమీద మట్టిని తవ్వేశారని, గండిపడటానికి ఇది ఒక కారణమని చెప్పారు. ఫలితంగా రెండు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. కృష్ణానదికి గతంలో ఎన్నడూలేని విధంగా 11 లక్షల క్యూసెక్కులకుపైబడి నీరు బ్యారేజీకి వచ్చిందని, అదే సమయంలో బోట్లు వచ్చి గుద్దుకోవడంతో కొంత ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. క్షేత్రస్థాయి పర్యటనలో కనిపించిన అనేక అంశాలు కదిలించాయని చెప్పారు. ఈ నష్టం నుండి రాష్ట్రం కోలుకునే వరకూ కేంద్రం అండగా ఉంటుందని తెలిపారు. వరద ఉధృతి తీవ్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

విజయవాడ సమీపంలోని జక్కంపూడిలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మంత్రి లోకేష్

సాయం కోసం ఎదురుచూపులు

- ఐదు రోజులైనా శివారు ప్రాంతాలకు అందని ఆహారం
- పారిశుధ్య చర్యలు ముమ్మరం

ముంపులోనే ఉన్న జక్కంపూడిలోని బుడమేరు వరద బాధితులు

2

కేసరపల్లి బుడమేరు వంతెన వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న చంద్రబాబు

గండిని పూడ్చేందుకు ఆర్మీ

- సిఎం చంద్రబాబు

వరదలో విజయవాడ నగరం మొత్తం అతలాకుతలం అయ్యిందని, అన్ని ఇళ్లలోకి నీళ్లు నిండిపోవడంతో కట్టుబట్టలతో బయటకు వచ్చారని తెలిపారు. కృష్ణానదికి 15 లక్షల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా ప్రకాశం బ్యారేజీని, కృష్ణానది కరకట్టలను పటిష్ట పరిచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో జరిగిన నష్టం వివరాలను కేంద్రమంత్రికి వివరించామని, వరద నష్టంపై పూర్తిస్థాయిలో అంచనాలు రూపొందించి కేంద్రానికి కి నివేదిక ఇస్తామనిచెప్పారు. బుడమేరు గండిని పూడ్చేందుకు ఆర్మీ వస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని ఉదారంగా ఆదుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.

దశాబ్దాల బుడమేరు గాథ!

- కమిటీలు, నిపుణుల నివేదికలకు బూజు
- పాపం ఏలికలదే

2

కామ్రేడ్ ఆర్ఎస్ కన్నుమూత

నేడు చించినాడలో అంత్యక్రియలు

ప్రజాశక్తి - భీమవరం

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) (97) వయోభారంతో గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన భీమవరం ఎఎస్ఆర్ నగర్‌లోని నివాసంలో తుది శ్వాస విడిచారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నేతలకు, కార్యకర్తలకు ఆర్ఎస్‌గా సుపరిచితులైన ఆయన కన్నుమూశారనే వార్త వినగానే శోకసముద్రంలో మునిగిపోయారు. ఆర్ఎస్ భౌతికకాయాన్ని సాయంత్రం 6 గంటల వరకూ భీమవరంలోనే ఉంచారు. ఈ వార్త వినగానే ఆర్ఎస్ భౌతికకాయంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బలరాం.... సిపిఎం జెండాను ఉంచి నివాళులర్పించారు. ఈ వార్త తెలిసి జిల్లా, భీమవరం పరిసరాలకు చెందిన పలువురు ప్రముఖులు.... ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శిం చి నివాళులర్పించారు. అనంతరం ప్రదర్శనగా ప్రత్యేక వాహనంపై పట్టణ పురవీధులగుండా మెంటేవారితోటలోని సిపిఎం జిల్లా కార్యాలయానికి తరలించి ప్రజల సందర్శన నిమిత్తం కొద్ది సేపు ఉంచారు. అనంతరం పాలకొల్లుకు, ఆ తర్వాత చించినాడకు తరలించారు.ఆర్ఎస్ మరణవార్త వినగానే... పలువురు ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లా నేతలు, కార్యకర్తలు చించినాడకు బయలుదేరారు. ఆర్ఎస్ పార్థీవ దేహానికి శుక్రవారం ఉదయం 9 గంటలకు చించినాడలో అంత్యక్రియలు జరగను న్నాయి.

గొప్ప పోరాటయోధుడు ఆర్ఎస్: సిపిఎం రాష్ట్ర కమిటీ నివాళి

సిపిఎం సీనియర్ నాయకులు రుద్రరాజు సత్యనారాయణ(97) మృతిపట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. గొప్ప పోరాటయోధులు, పశ్చిమగోదావరి జిల్లా ప్రజల ప్రియతమ నాయకులని, ఆయన యావత్ జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశారని, పీడిత ప్రజల విముక్తి కోసం, శ్రామికవర్గ రాజ్యంకోసం అహరహం కృషి చేశారని తెలిపింది. ప్రజల కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాడారని పేర్కొంది. భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో 1977-78, 1978-80 మధ్యకాలంలో జైలుకెళ్లారని, 1967-72లో శాసనసభ్యునిగా అసెంబ్లీలోనూ ప్రజా సమస్యలపై పోరాడారని తెలిపింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పార్టీని విస్తరింపజేయడంలోనూ, సమస్యలపై సమరశీలం గా పోరాడటంలోనూ, కార్యకర్తలకు మనోధైర్యం కల్పించి నిలబెట్టడంలోనూ దిట్టని వివరించింది. పశ్చిమగోదావరి జిల్లా రైతు ఉద్యమ నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేనిదని, ఆయన మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని రాష్ట్ర కమిటీ జోహార్లు అర్పించింది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది.

పోలీసు కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టులు

పోలీసు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి

- 'భద్రాద్రి' జిల్లాలో ఎన్‌కౌంటర్
- మృతుల్లో అగ్రనేత లచ్చన్న

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. కరవకగూడెం మండలం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం ఈ సంఘటన జరిగింది. మృతుల్లో తెలంగాణకు చెందిన మావోయిస్టు పార్టీ మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి, అగ్రనేత కుంజా వీరయ్య అలియాస్ లచ్చన్న ఉన్నారు. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు గ్రేహౌండ్స్ సిబ్బందికి గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఎదురుపడ్డ మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని జిల్లా ఎస్‌పి రోహిత్ రాజ్ విలేకరులకు చెప్పారు. దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపారని ఆయన తెలిపారు. కాల్పులు ఆగిన అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించగా ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు చెప్పారు. మృతుల్లో లచ్చన్నతో పాటు పూణెం లక్మా (బీజాపూర్), కోవసి రాము (ఎటపాక, ఆంధ్రప్రదేశ్), పోడియం కోసయ్య, కొంటావా (చర్ల మండలం), దుర్గేష్‌గా గుర్తించారు. మావోయిస్టులు ఉపయోగించిన 2 ఏకే-47లు, ఒక 303 రైఫిల్, ఎస్ఎల్ఆర్-1, వాకీ టాకీలు, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి రోహిత్ రాజ్ తెలిపారు.

భయం గుప్పెట్లో ముంపు మండలాలు

- ఉప్పొంగుతున్న గోదావరి, శబరి
- స్తంభించిన రాకపోకలు
- ధవళేశ్వరంలోనూ ఒకటో ప్రమాద హెచ్చరిక

ప్రజాశక్తి- యంత్రాంగం

గోదావరి, శబరి నదులు ఉప్పొంగడంతో అల్లూరి జిల్లా విఆర్.పురం, కూనవరం, ఎటపాక, చింతూరు మండలాల్లోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. భద్రాచలం వద్ద గురువారం రాత్రి తొమ్మిది గంటలకు గోదావరి 45 అడుగులకు చేరుకొంది. అక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ధవళేశ్వరం వద్ద నీటిమట్టం పెరగడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. చింతూరు వద్ద శబరి 30 అడుగుల నీటిమట్టానికి చేరడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. చింతూరు-విఆర్.పురం మధ్య సూటూరు వద్ద సోకులేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో 50 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా చోట్ల అధికారులు నాటు పడవలు ఏర్పాటు చేశారు. విఆర్.పురం మండలం ఒడ్డిగూడెం, శ్రీరామగిరి, రామవరం, అడవి వెంకన్నగూడెం, చింతరేగుపల్లి గ్రామాల్లో రోడ్లపైకి నీరు చేరడంతో 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సామాన్లు సర్దుకుని సిద్ధంగా ఉన్నామని, అధికారులు పడవలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. పడవలు అందుబాటులో లేకపోవడంతో నడుము లోతు నీటిలో దిగి కొంతమంది సామాన్లు మోసుకుంటూ వెళ్లడం కనిపించింది. భద్రాచలం వద్ద మరో మూడు అడుగుల మేర గోదావరి నీటిమట్టం పెరిగితే తమ గృహాల్లోకి నీరు చేరుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. కూనవరంలోని మురుమూరు రోడ్డుపైకి నీరు చేరడంతో భద్రాచలానికి, కూనవరానికి మధ్య రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. పలుచోట్ల మిర్చి పంట వరదకు దెబ్బతింది. మారేడుమిల్లి మండలంలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో జనజీవనం స్తంభించింది. బొడ్లంక

మిగతా7లో

అల్లూరి జిల్లా విఆర్.పురం మండలం ఒడ్డుగూడెం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోతున్న వరద బాధితులు

బిజెపి సర్కారు నిర్వాకం వల్లే

ఆర్యన్ హత్య

- ఆ కుటుంబానికి తగిన భద్రత, నష్ట పరిహారం అందించాలి
- ఆయన సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్

7

రాష్ట్రం నుంచి ఇద్దరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

- రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా అవార్డుల ప్రదానం

7

మతహింసకు వ్యతిరేకంగా సమైక్యం కావాలి

పోప్, ఇండోనేషియా ఇమామ్ పిలుపు

జకార్తా : మతపరమైన హింసకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ ఐక్యం కావాలని పోప్ ఫ్రాన్సిస్, ఇండోనేషియా ఇమామ్ నజరుద్దీన్ ఉమర్ పిలుపునిచ్చారు. దక్షిణాసియాలోనే అతిపెద్దదైన జకార్తాలోని ఇస్తిఖ్‌లాల్ మసీదులో గురువారం నజరుద్దీన్ ఉమర్‌తో పోప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా "మానవాళి కోసం మత సామరస్యత"కై వారు పిలుపునిచ్చారు. మతపరమైన హింసకు వ్యతిరేకంగానూ, పర్యావరణ పరిరక్షణకు చేతులు కలపాల్సిందిగా వారు కోరారు. భూగోళం పరిరక్షణకు సమైక్య కార్యాచరణ చేపట్టాలని, సర్వ మతాల మధ్య స్నేహ బంధం కోసం కృషి చేయాలని కోరుతూ ఉమ్మడి డిక్లరేషన్‌పై వారు సంతకాలు చేశారు. ఈ సమావేశానికి పలువురు మతపెద్దలు హాజరయ్యారు. ఈ డిక్లరేషన్ రెండు సందేశాలపై దృష్టి పెట్టిందని నజరుద్దీన్ పేర్కొన్నారు.

వాటిలో మొదటి సందేశం 'మానవత్వం ఒకటే. దానికి ప్రత్యామ్నాయం లేదు' అని, 'పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలి' అన్నది రెండవ సందేశమని తెలిపారు. "మతాల సారం ఒక్కటే. సునిశితంగా పరిశీలించినట్టైతే, మనల్ని ఏదైతే వేరుచేస్తోందో దానికి మించి భగవంతుడిని చేరుకునే క్రమంలో మనందరం యాత్రికులం. మనమంతా సోదరులం.' అని పోప్ పేర్కొన్నారు. ఘర్షణలను, యుద్ధాలను రేకెత్తించడానికి మతాన్ని ఆయుధంగా వినియోగించవద్దని హెచ్చరించారు. పర్యావరణ సంక్షోభం మానవ నాగరికత అస్థిత్వానికి ముప్పుగా మారుతోందని అన్నారు. యుద్ధాలు, సంఘర్షణలు వంటి మానవాళి భవిష్యత్తును నాశనం చేసే సంక్షోభాలను ఎదుర్కొనే, వాటిని పరిష్కరించే బాధ్యతను తాము తీసుకుంటామని తెలిపారు. ఆసియా పసిఫిక్ దేశాల్లో రెండు వారాల పర్యటనలో భాగంగా మంగళవారం పోప్ ఇండోనేషియా చేరుకున్నారు. అనంతరం పపువా న్యూగినియా, తూర్పు తైమూర్, సింగపూర్‌లలో కూడా పర్యటించనున్నారు.

పోప్ ఫ్రాన్సిస్, ఇండోనేషియా ఇమామ్ నజరుద్దీన్ ఉమర్, ఇతర మత పెద్దలు

ఎంఎల్ఎ ఆదిమూలం లైంగిక వేధింపులు

- టిడిపి నుండి సస్పెన్షన్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో చిత్తూరు జిల్లా సత్యవేడు ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు పడింది. టిడిపి మహిళా నాయకురాలు హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తన భర్తతో కలిసి ఆయనపై ఆరోపణలు చేయడం, అకృత్యాలకు సంబంధించిన కొన్ని వీడియోలను విడుదల చేయడం, ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ పార్టీ అధిష్టానం స్పందించి ఈ నిర్ణయం తీసుకుంది. ఆదిమూలంను టిడిపి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

లేళ్ల అప్పిరెడ్డి, నందిగం సురేష్ అరెస్ట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్‌లను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఇందులో నందిగం సురేష్‌ను హైదరాబాద్‌లో, లేళ్ల అప్పిరెడ్డిని బెంగుళూరులో అరెస్ట్ చేశారు. టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్‌ను హైకోర్టు బుధవారం తిరస్కరించిన సంగతి తెలిసిందే. దీంతో అదే రోజు ఈ కేసులో నిందితులైన ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్,మాజీ ఎంపి నందిగం సురేష్, దేవినేని అవినాష్‌లతో పాటు మరో 14 మంది అజ్ఞాతంలోకి వెళ్లారు. వీరిని అరెస్ట్ చేసేందుకు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన పోలీసులు 12 బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలను చేపట్టారు. విజయవాడ డిప్యూటి మేయర్ శైలజ భర్త శ్రీనివాసరెడ్డిని బుధవారంనాడే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నందిగం సురేష్ ఇంటికి వెళ్లగా లేడని సమాచారం అందింది. ఫోన్ ఆధారంగా హైదరాబాద్‌లో వున్నట్లు తెలుసుకొని ఒక బృందం హైదరాబాద్‌కు వెళ్లి గురువారం తెల్లవారు జామున ఆయన్ను అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుండి మంగళగిరి తీసుకొచ్చి కోర్టులో ప్రవేశపెట్టగా ధర్మాసనం రెండువారాల పాడు రిమాండ్ విధించింది. దీంతో నందిగం సురేష్‌ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు. అలాగే లేళ్ల అప్పిరెడ్డి బెంగుళూరులో వున్నట్లు సమాచారం అందుకొని అక్కడికి వెళ్లిన పోలీసు బృందాలు గురువారం సాయంత్రం అదుపులో తీసుకొని మంగళగిరికి బయలు దేరారు. ఉండవల్లిలోని చంద్రబాబునాయుడు ఇంటిపై దాడికి వెళ్లిన మాజీ మంత్రి జోగి రమేష్‌కు కూడా ముందస్తు బెయిల్ నిరాకరించడంతో ఆయన కూడా అజ్ఞాతంలోకి పోయారు. మాజీ మంత్రి జోగి రమేష్, తలశిల రఘురామ్, దేవినేని అవినాష్ కోసం పోలీసులు గాలింపు చర్యలను చేపట్టారు.

లేళ్ల అప్పిరెడ్డి



నందిగం సురేష్

33కు చేరిన మరణాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భారీ వర్షాలు, వరదలతో రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది మరణించినట్లు ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఇందులో 31 మంది మరణించగా, ఇద్దరు కనబడటం లేదని తెలిపింది. మరణించిన వారిలో ఎన్‌టిఆర్ జిల్లాలో 25 మంది మరణించగా, ఇద్దరు కనబడటం లేదు. విజయవాడ మొగల్‌రాజపురంలో కొండ చరియలు విరిగిపడి ఐదుగురు చనిపోగా, వరదలతో విజయవాడ రూరల్ జి కొండూరు మండలంలో నలుగురు, రెడ్డిగూడెం మండలంలో ఒకరు, కంచికచర్ల మండలంలో ఒకరు, మైలవరం మండలంలో ఇద్దరు, విజయవాడ ఉత్తరం మండలంలో ఐదుగురు, విజయవాడ తూర్పు మండలంలో ఒకరు మరణించారు.

గుంటూరు జిల్లాలో ఏడుగురు మరణించారు. ఇందులో ఒక టీచర్, ఇద్దరు విద్యార్థులు, పెదకాకాని మండలంలో ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్న వారు కూడా ఉన్నారు. పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలో ద్విచక్రవాహనంపై వెళ్తూ ఒకరు మృతి చెందారు.

వరద బాధితులకు విరాళాలు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ ఆ పార్టీ శ్రేణులను కోరారు. విజయవాడ నగరంలోని మూడో వంతు జనాభా ప్రళయ తాకిడికి లోనయ్యారని, ఉమ్మడి గుంటూరు జిల్లా కూడా పాక్షికంగా గురైందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వరద బాధిత ప్రాంతాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. ఎవరికి తోచినంత మొత్తాన్ని వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించాలని విజ్ఞప్తి చేశారు.

వరద బాధితులకు సేవలందించిన టిడిపి నాయకులను టిడిపి కార్యాలయంలో పల్లా సన్మానించారు. పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని మాజీ మంత్రి ఆర్‌కె రోజాను టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ హెచ్చరించారు. బుడమేరుకు గతంలో చంద్రబాబు డబ్బులు కేటాయించినా జగన్ తన ప్రభుత్వంలో పట్టించుకోలేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. 37,555 క్యూసెక్కుల వరద నీటిని కృష్ణానదికి తరలించేందుకు రూ.464 కోట్లతో చంద్రబాబు టెండర్లు పిలిచి మొదలుపెట్టిన పనులను జగన్ నిలిపేశారని విమర్శించారు.

డ్వామా పీడీపై క్రమశిక్షణ చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా లంక గ్రామాల పునరావాస కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహించిన కారణంతో బాపట్ల జిల్లా డ్వామా పీడీ రాజేష్‌ను పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సహకార శాఖ అధికారితో పాటు మరో ఇద్దరు ఉద్యోగులపై వేటు వేసిన కలెక్టర్ తాజాగా డ్వామా పీడిపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు.

గ్యాస్ స్టవ్ రిపేర్లు, సిలిండర్ల సరఫరా కోసం 10 ఉచిత సర్వీస్ సెంటర్లు

- పౌరసరఫరాలశాఖ ఎమ్‌డి వీరపాండియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరదలు కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో గ్యాస్ స్టవ్ రిపేర్లు, సిలిండర్ల సరఫరా కోసం విజయవాడలోని 10 ప్రాంతాల్లో ఉచిత సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పౌరసరఫరాలశాఖ ఎమ్‌డి (ఎఫ్‌ఎసి) వీరపాండియన్ తెలిపారు. ఈ మేరకు గురువారం గ్యాస్ కంపెనీల అధికారులతో చర్చించారు. సర్వీస్ సెంటర్లలో ఉచితంగా రిపేరు చేయడంతోపాటు విడి భాగాలు మార్చడం, అవసరమైతే తక్కువ ధరకే విడి భాగాలు సరఫరా చేసి రిపేరు చేసేందుకు గ్యాస్ కంపెనీల నిర్వాహకులు అంగీకరించారని తెలిపారు.

నగరంలో ఏర్పాటు చేసిన సర్వీస్ సెంటర్లు

వార్డు సెక్రటేరియట్ నెంబరు 42, షాదీఖానా గుప్తా సెంటర్, కుమ్మరిపాలెం, ఆర్‌టిసి షాప్‌రోడ్, భవానీపురం, చిట్టినగర్ ఈద్గామహల్, ఆర్‌సిఎం స్కూల్, ఎంఎల్ఎస్ పాయింట్ గొల్లపూడి, గోకరాజు గంగరాజు స్కూల్, ఎస్‌సి కమ్యూనిటీ హాల్, మొగల్రాజపురం, ఎపిఎస్ఆర్ఎంసి హైస్కూల్, రవీంద్ర భారతి స్కూల్, సత్యనారాయణపురం, కొత్తపేట కెబిఎన్ కాలేజీల్లో ఉచితంగా సర్వీస్ సేవలు గురువారం నుంచే అందుబాటులోకి వచ్చాయని ఎమ్‌డి వీరపాండియన్ పేర్కొన్నారు.

గాయపడ్డ ఫార్మా కార్మికుడు మృతి

ప్రజాశక్తి - పరవాడ (అనకాపల్లి)

పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని సినర్జిన్ ఫార్మా కంపెనీలో గత నెల 22న జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కార్మికుడు ఒయాబన్ కొరా (24) ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందారు. ఆయన జార్ఖండ్‌కు చెందినవారు. దీంతో ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య నాలుగుకు చేరింది.

దశాబ్దాల బుడమేరు గాథ!

- కమిటీలు, నిపుణుల నివేదికలకు బూజు
- పాపం ఏలికలదే
- రైతులు, ప్రజలే సమిధలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

తిలా పాపం తలా పిడికెడు అన్న సామెత బుడమేరు ముంపు విషాదానికి సరిగ్గా సరిపోతుంది. బుడమేరు సమస్య రాత్రికి రాత్రి పుట్టుకొచ్చింది కాదు. దశాబ్దాలుగా మథనంలో ఉన్నదే. ఎప్పుడో 1903 నుంచి బుడమేరు వరదల ప్రస్థానం రికార్డుల్లో నిక్షేపంగా దొరుకుతుంది. మిత్రా, శ్రీరామకృష్ణయ్య కమిటీ, ఇతర నిష్ణాత నిపుణుల అధ్యయన నివేదికలు, సిఫారసులు కాలక్రమంలో అటకెక్కాయి. బుడమేరు ఉప్పొంగిన ఏ పొద్దుకా పొద్దు మాట్లాడుకోవడం తదుపరి మర్చిపోవడం ఏలికలకు ఆనవాయితీగా మారింది. మూలన పడేసిన బుడమేరు పాత రికార్డుల బూజు దులపాల్సిన అగత్యం ఏర్పడింది. ప్రస్తుతం ఎన్నడూ లేని ముంపును బెజవాడ చవిచూసింది. రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భాగమైన విజయవాడ నగర, పరిసర ప్రాంత వాసుల బతుకులను కకావికలం చేసిన, వేలాది ఎకరాల్లో పంటలను సర్వనాశనం కావించిన, కోట్లాది రూపాయల విలువగల ఆస్తి నష్టానికి, పదుల సంఖ్యలో ప్రాణ నష్టానికి కారణమైన బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని యుద్ధప్రాతిపదికన ఆచరణలో పెట్టడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత.

ఇబ్రహీంపట్నం కవులూరు వద్ద బుడమేరు గండిని పూడుస్తున్న దృశ్యం

మొదలెక్కడ?

బుడమేరు... కొల్లేరులో పడే నదుల్లో అతి పెద్దది. నది మొత్తం పొడవు 113 కిలోమీటర్లు. పరీవాహక ప్రాంతం 1,880 చదరపు కిలోమీటర్లు. సముద్ర మట్టానికి 564 మీటర్ల ఎత్తులో విజయవాడకు ఉత్తరాన సుమారు 60 కిమీ దూరంలో తెలంగాణాలో ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రస్తుత ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలోని జమ్ములవోలు కొండలలో ప్రారంభమై మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో ప్రవహించి విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతానికి చేరుతుంది. మధ్యలో కొండవాగు, కోతులవాగు, పులివాగు, బీమ్‌వాగు, లోయవాగు, దొర్లింతలవాగు, ఇంకా అనేక వాగుల ప్రవాహాలను తనలో కలుపుకుంటుంది. ప్రారంభం నుంచి దక్షిణదిశగా 47 కిమీ ప్రవహించి అక్కడి నుంచి 10 కిమీ కృష్ణా నదికి సమాంతరంగా ప్రవహించి ఎనికేపాడు అండర్ టన్నెల్ ద్వారా ఏలూరు కాల్వను దాటుకొని అక్కడి నుంచి ఈశాన్యాన 55 కిమీ ప్రవహించి కొల్లేరులో కలుస్తుంది. ఏలూరు కాల్వ, రైవస్ కాల్వ మధ్య అనేక మలుపులు తిరుగుతుంది. పరీవాహక ప్రాంతంలో 1,335 చ.కి. పర్వత, ఎత్తయిన ప్రాంతం కాగా మిగతాది డెల్టా ప్రాంతం. వర్షాకాలంలోనే బుడమేరు కనిపిస్తుంది. మామూలు రోజుల్లో ఎండిపోయి ఉంటుంది.

నూటపాతికేళ్ల ప్రస్థానం

బుడమేరు వరదల రికార్డులు 1903 నుంచీ ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక 1960లో వెలగలేరు వద్ద వరద నియంత్రణకు 11 అడుగుల ఎత్తులో 11 గేట్లతో రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి వరద విజయవాడ, కొల్లేరు వైపు పోకుండా కృష్ణానదిలోకి మళ్లింపు కాల్వ తొవ్వారు. ఆ కాల్వ ప్రవాహ సామర్థ్యం 7,500 క్యూసెక్కులు. బుడమేరుకు వరదలొచ్చిన ప్రతిసారీ వెలగలేరు వద్ద 40 వేల క్యూసెక్కులకు పైన నీటి ప్రవాహం ఉంటుంది. అందువలన డైవర్షన్ చానల్ సామర్థ్యం సరిపోక బెజవాడను తరచు ముంచుతోంది. 1991లో వరద నియంత్రణ ప్రాజెక్టులో భాగంగా డైవర్షన్ చానల్ సామర్థ్యాన్ని 15 వేల క్యూసెక్కులకు పెంచారు. 2006లో వరదలు రావడం వలన, పోలవరం కుడి కాల్వను ఇక్కడే అనుసంధానం చేసి గోదావరి జలాలను కృష్ణాలో కలపడం కోసం 2006లో కాల్వ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేందుకు ప్రతిపాదనలు రూపొందాయి. ఆ పనులు ఇంకా పూర్తి కాలేదు. 1970లలో ఎన్‌టిపిఎస్ వచ్చింది. ఎన్‌టిపిఎస్ అభ్యంతరాల వలన కాల్వ సామర్థ్యం పెంచలేదన్న అభిప్రాయాలు ఉన్నాయి. దాంతో పాటు 2000లలో కాల్వపై 1.2 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు కట్టినందున కూడా కాల్వ విశాలం చేయలేదని చెబుతారు. కాల్వ ప్రవాహానికి అడ్డుగా ఉందని సదరు పవర్ ప్రాజెక్టును నిలిపేసినా నిర్మాణాలు అలాగే ఉన్నాయి. పట్టిసీమ నుంచి గోదావరి జలాలు పవిత్ర సంగమానికి ఆ కాల్వ నుంచే వెళుతున్నాయి.

మిత్రా కమిటీ

1964లో బుడమేరుకు రికార్డు స్థాయిలో వరదలొచ్చి బెజవాడ మునిగింది. దాంతో కేంద్ర జలసంఘం ఎసి మిత్రా నేతృత్వంలో నిపుణుల కమిటీని వేసింది. సదరు కమిటీ పలు సిఫారసులు చేసింది. బుడమేరు వరద నియంత్రణకు, మెట్ట ప్రాంతంలో సాగునీటి అసవరాలు తీర్చేందుకు గౌరారం, బాడవ, చంద్రగూడెం, రెడ్డిగూడెం, తోలుకోడు, నందిగామ, మాధవరం, పులివాగు, లోయవాగు, వెల్లటూరు, వీరపనేనిగూడెం వద్ద రిజర్వాయర్లు నిర్మించాలని సూచించింది. నది ప్రవాహంలో మలుపులు సరి చేయాలని, కరకట్టలను పటిష్టం చేయాలని, బ్రహ్మయ్యలింగం చెరువు నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని తెలిపింది. ఆర్థిక, రాజకీయ, జమిందార్లు, మోతుబరుల అభ్యంతరాలు, తదితర కారణాల వలన ఇవేమీ ఆచరణ రూపం దాల్చలేదు. 1989లో శ్రీరామకృష్ణయ్య కమిటీ చేసిన సూచనలనూ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయి.

పరిష్కారాలివీ..

ప్రస్తుత పరిస్థితుల్లో గత కమిటీల సిఫారసులు అంతగా ఉపయోగపడవని ఇంజనీర్లు చెబుతున్నారు. వెలగలేరు డైవర్షన్ చానల్ సామర్థ్యం ప్రతిపాదిత 35 వేల క్యూసెక్కులకు పెంచేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని అభిప్రాయపడుతున్నారు. పోలవరం పూర్తయితే కచ్చితంగా అంతటి సామర్థ్యం ఉండాల్సిందే. వరదలొచ్చినప్పుడు వెలగలేరు రెగ్యులేటర్ వద్ద 40 వేల క్యూసెక్కులకు పైన ప్రవాహం ఉంటుంది. కృష్ణానదిలో వరద ఉంటే డైవర్షన్ కాల్వ నీరు వెనక్కి ఎగతంతుంది.

అలాంటి సమయాల్లో తప్పనిసరిగా వెలగలేరు రెగ్యులేటర్ గేట్లు ఎత్తాలి. నీరు విజయవాడకే వెళుతుంది. నది, ఉపనదుల కరకట్టల ఎత్తు పెంపు, సమర్థ నిర్వహణ, పటిష్టత, అవసరమైన చోట రక్షణ గోడల నిర్మాణం చేపట్టాలి. నది వంపులను సరిచేసి విశాలం చేయాలి. నది ప్రవాహానికి అడ్డుగా ఉన్న వంతెనల ఎత్తు పెంచాలి. సొరంగాలు, ఇతర ప్రాంతాల్లో, డ్రైనేజీల్లో పూడిక తీయాలి. కాల్వ సామర్థ్యం పెంపుపై ఎన్‌టిపిఎస్‌కు అభ్యంతరాలుంటే ప్రత్యామ్నాయం చూసుకోమనాలి.

కేంద్రానికి నివేదిక

- వరదలపై కేంద్ర బృందం సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ, కృష్ణా నదికి వచ్చిన వరదల్లో జరిగిన నష్టంపై కేంద్రానికి నివేదిక ఇస్తామని కేంద్ర హోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్‌కుమార్ జిందాల్ తెలిపారు. వరద ముంపు ప్రాంతాల పర్యటనలో భాగంగా నిపుణులతో కూడిన బృందం విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు ప్రకాశం బ్యారేజీని పరిశీలించింది. వారికి జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇఎన్‌సి వెంకటేశ్వరరావు వివరాలను అందించారు. కొండపల్లి సమీపంలో బుడమేరుకు పడ్డ గండ్లను పరిశీలించారు. అనంతరం విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూములో అధికారులతో సమీక్ష నిర్వహించారు. దీనిపై సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లును పరిశీలించామని తెలిపారు. బుడమేరు గండ్లను పూడ్చేందుకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారులతో కూడిన బృందం వస్తుందని వివరించారు. మొత్తం పరిస్థితిపై నివేదిక తయారు చేశామని, నష్టం అంచనాలతో కూడిన నివేదికను వీలైంత త్వరగా కేంద్రానికి ఇస్తామని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో నిపుణులు కల్నల్ కె.పి.సింగ్, సిద్ధార్థమిత్రా, ఎం.రమేష్‌కుమార్, ఆర్.గిరిధర్, వివిఎన్.ప్రసన్న పాల్గొన్నారు. వారితోపాటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్, ఇడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గురువుల రుణం తీర్చుకోలేం

- ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా చంద్రబాబు, పవన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గురువులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఎక్స్ లో ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులను గౌరవించుకుంటే మన సంస్కృతిని మనం గౌరవించుకోవడమేనని తెలిపారు. సమున్నత జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల పాత్ర అనిర్వచనీయమైందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో దేశానికి జ్ఞాన సంపన్నులైన, అంకితభావం కలిగిన యువతను అందించేందుకు ఉపాధ్యాయులు తపిస్తారని తెలిపారు. బోధన వృత్తిలో ఉన్నవారికి బోధనేతర బాధ్యతల భారం లేకుండా కూటమి ప్రభుత్వం చూస్తోందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో ప్రకటనలో విలువలతో కూడిన విద్యను అందిస్తూ సమాజానికి దిక్సూచిగా ఉపాధ్యాయులు నిలుస్తారని పేర్కొన్నారు.

'సర్వేపల్లి'కి నివాళులర్పించిన జగన్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నివాళులర్పించారు. ఆయన నివాసంలో పార్టీ నేతలు వైఎస్ అవినాష్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, సురేష్‌బాబు, చక్రవర్తిలతో కలిసి గురువారం నిర్వహించారు.

టిడిపి కార్యాలయంలో

రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం టిడిపి కార్యాలయంలో గురువారం జరిగింది. రాధాకృష్ణన్ చిత్రపటానికి ఆ పార్టీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, పార్టీ నేతలు మన్నవ సుబ్బారావు, పార్టీ నాయకులు ఏవీ రమణ, పర్చూరి కృష్ణ, హాజీ హసన్ బాష, బుచ్చిరాంప్రసాద్, దారపనేని నరేంద్రబాబు, చెన్నుపాటి గాంధీ, రాజశేఖర్, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన రాధాకృష్ణన్, ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో ఇంటి ఆవరణలోకి ఇచ్చిన నీటిని నీటితో శుభ్రం చేసుకుంటున్న దృశ్యం

ఇంకా ముంపులోనే ఉన్న జక్కంపూడిలోని బుడమేరు వరద బాధితులు

సాయం కోసం ఎదురుచూపులు

- వరద వచ్చి ఐదు రోజులైనా శివారు ప్రాంతాలకు సక్రమంగా అందని ఆహారం
- పారిశుధ్య చర్యలు ముమ్మరం

ప్రజాశక్తి- విజయవాడ

వరద బాధితులకు ఐదు రోజులైనా కష్టాలు వీడడం లేదు. ఇంకా అనేక ప్రాంతాల్లో వరద నీరు నిల్వ ఉండిపోయింది. విజయవాడ సింగ్‌నగర్, కండ్రిక, రాజరాజేశ్వరిపేట, పాయకాపురం, శాంతినగర్, ఎల్‌బిఎస్ నగర్, సితారా రోడ్, విద్యాధరపురం, జక్కపూడి, రాయనపాడు, గొల్లపూడి ప్రాంతాల్లో రెండు లక్షల మందికిపైగా బాధితులు ఇంకా జల దిగ్బంధనంలోనే ఉన్నారు. కొన్నిచోట్ల వరద ఉధృతి తగ్గినా మురుగు మధ్యలో మగ్గిపోతున్నారు. దీంతో, ఆహారం, మంచినీటి కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. భోజనం ప్యాకెట్లు, ఇతర ఆహార పదార్థాలు, మంచినీరు వంటివి ప్రధాన రహదారుల వెంట ఉన్న వీధుల్లోని బాధితులకే అందుతున్నాయి. సింగ్‌నగర్ శివారు ప్రాంతాలతో పాటు, పలు శివారు ప్రాంతాలకు సాయం సరిగా అందడం లేదు. వరద బాధితుల దయనీయ పరిస్థితికి చలించి పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రయివేటు సంస్థలు పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వడంతోపాటు భోజనం ప్యాకెట్లు, పాలు, బిస్కెట్లు, ఇతర ఆహార పదార్థాలు, మంచినీటి బాటిళ్లను విజయవాడకు పంపుతున్నా వాటిని వినియోగించుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..

పేరుకుపోయిన బురద

కాలనీల్లోని ఇళ్లు నీటిలో మునిగిపోయాయి. ఎక్కడ చూసినా బురదమయం అయ్యాయి. వరద కారణంగా ఇళ్లల్లోని పరుపులు, దిండ్లు, బట్టలు, ఇతర సామగ్రి మొత్తం వీధుల్లోకి కొట్టుకొచ్చి మేటవేశాయి. వరద తగ్గుముఖం పట్టడంతో ఇళ్లను శుభ్రం చేసుకునేందుకు బాధితులు ప్రయత్నిస్తున్నారు. అగ్నిమాపక యంత్రాలు, నీటి ట్యాంకర్లతో వీధులను శుభ్రం చేసే ప్రక్రియను అధికార యంత్రాంగం చేపట్టింది. ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అగ్నిమాపక యంత్రాలను ఇక్కడికి తరలించింది. వేలాది మంది మున్సిపల్ సిబ్బందితో పారిశుధ్య పనులను పెద్ద ఎత్తు చేపట్టారు. ఇళ్లలో పేరుకుపోయిన బురదను, తమ వస్తువులను వరద నీటితోనే శుభ్రం చేసుకుంటున్నారు. పౌర సరఫరా శాఖ ఆధ్వర్యాన బాధితులకు బియ్యం పంపిణీకి అధికారులు ఏర్పాటు చేశారు. ఇందుకు రాష్ట్రంలోని పలు వాహనాలను విజయవాడ రప్పించారు.

ధరలకు రెక్కలు

వరద బాధితుల దయనీయ స్థితిని కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇష్టారాజ్యంగా ధరలు పెంచి సరుకులు విక్రయిస్తున్నారు. ఉప్పు, పప్పు, బియ్యం, కూరగాయలు, ఆఖరుకు పశువుల దాణా... ఇలా అన్ని రకాల సరుకుల ధరలూ పెంచేశారు. సింగ్‌నగర్‌కు చెందిన ఇబ్రహీం అనే వరద బాధితుడు సత్యనారాయణపురంలోని ఓ షాపునకు వెళ్లగా, అర కిలో గోధుమ పిండి రూ.40కుగాను రూ.50, బొంబాయి రవ్వ కిలో రూ.35కుగాను రూ.60, ఉల్లిపాయలు కిలో రూ.40కిగాను రూ.65 షాపు యాజమాని వసూలు చేశారు.

పశువుల దాణాకు ఉపయోగించే శనగచెక్క కిలో రూ.40 ఉండగా రూ.50కు, తవుడు రూ.43 నుంచి రూ.52కు, టమాటా కిలో రూ.50కు విక్రయించినట్లు 59వ డివిజన్‌కు చెందిన ముక్కంటి అనే వరద బాధితుడు వివరించారు. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టమాటాలు తీసుకుంటే ఏకంగా రూ.400 తీసుకున్నారని సుందరయ్య నగర్‌కు చెందిన మనోహర్, రవికుమార్ తెలిపారు. రూ.5 కొవ్వొత్తును రూ.8కు విక్రయిస్తు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.

వరద ముంపు ప్రాంతాల్లో కేంద్ర బృందం పరిశీలన

వరద ముంపు ప్రాంతాల్లో గురువారం కేంద్ర బృందం పర్యటించింది. వరద బాధితులతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకుంది. కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలో వచ్చిన ప్రత్యేక బందం బుడమేరు వరదకు నీట మునిగిన ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్, కండ్రిక, పైపుల రోడ్డు, విశాలాంధ్ర కాలనీ, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్, ఎల్‌బిఎస్ నగర్, పాయకాపురం చేపల మార్కెట్ ప్రాంతాల్లో పర్యటించింది. ట్రాక్టర్‌పై ప్రయాణించి వరద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించింది.

అనంతరం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్ - కవులూరు వద్ద బుడమేరుకు పడిన గండ్లను పూడ్చే పనులను పరిశీలించింది. అక్కడ ప్రభుత్వం చేపట్టిన చర్యలను అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్- (ఎపి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ)ని, బోట్లు ఢీకొని దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజి గేట్లను పరిశీలించింది. ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను అధికారులు కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా ఎపి విపత్తు నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో కేంద్ర బృందం సమీక్షించింది. ఈ బృందం వెంట రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఉన్నారు.

మధురానగర్ రైల్వే బ్రిడ్జి పై వెళ్తున్న చంద్రబాబు

బుడమేరు కాల్వ ప్రక్షాళన

- ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ

బుడమేరు కాల్వ ప్రక్షాళన చేపడతామని, గతంలోనే ఈ కాల్వ ఆధునీకరణకు నిధులు కూడా కేటాయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గురువారం విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ, బుడమేరు ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. బల్లకట్టుపై బుడమేరు దాటి ముంపు బాధితులను పరామర్శించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గన్నవరం మండలం కేసరపల్లి వద్ద బుడమేరు కాల్వపై వరద ఉధృతిని పరిశీలించారు. బుడమేరులో వరద తగ్గినందున అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. విజయవాడ మధురానగర్ రైల్వే బ్రిడ్జి వద్ద బుడమేరు వరదను పరిశీలించారు.

చంద్రబాబుకు తృటిలో తప్పిన ప్రమాదం

విజయవాడ పరిధిలోని మధురానగర్‌లో బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. వరదను పరిశీలించేందుకు గురువారం మధ్యాహ్నం మధురానగర్ వద్ద ఉన్న రైలు వంతెనపైకి ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. రైలు బ్రిడ్జిపై నడిచి బుడమేరు ఉధృతిని పరిశీలించారు. రైలు వంతెనపై ఆయన నడుస్తుండగానే రైలు ఎదురుగా రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. రైలు తగలకుండా సిఎం ఓ పక్కకు నిలబడ్డారు. చంద్రబాబుకు అతి సమీపంగా రైలు వెళ్లింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. రైలు వెళ్లిపోయాక అధికారులు, భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

ఎంఎల్‌ఎ ఆదిమూలంపై ఇవీ ఆరోపణలు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

ఎంఎల్‌ఎ ఆదిమూలంపై బాధితు రాలైన టిడిపికి చెందిన మహిళా నాయకురాలి పలు ఆరోపణలు చేశాయి. ఆమె మీడియాకు తెలియజేసిన వివరాల ప్రకారం... టిడిపి కార్యక్రమాల్లో ఆదిమూలం తరచుగా ఆమెను కలిసేవారు. ఫోన్ కాల్స్, రాత్రులు మెసేజ్‌లతో వేధించేవారు. భయపెట్టి తిరుపతిలోని ఒక హోటల్‌కు తీసుకెళ్లి మూడుసార్లు బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డారు. దీనిపై ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరించేవారు. ఇప్పటికే ఈ విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు బాధితురాలు లేఖలు రాశారు. చివరకు విసుగుచెంది ఆదిమూలం నిజస్వరూపాన్ని బట్టబయలు చేయడానికి పెన్ కెమెరా తీసుకెళ్లి ఆయన దురాగతాలపై సాక్ష్యాలు సేకరించారు.

తక్షణం అరెస్టు చేయాలి : ఐద్వా

ఆదిమూలంను తక్షణం అరెస్టు చేయాలని, ఎంఎల్‌ఎ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని, బాధితురాలికి న్యాయం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు ఎం.జయంతి, కార్యదర్శి పి.సాయిలక్ష్మి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఐద్వా ఆధ్వర్యాన జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళా నాయకురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడడమే కాకుండా అత్యాచారం చేసి, ఆమెను బ్లాక్‌మెయిల్ చేయడం దారుణమన్నారు. తొలుత చంద్రబాబుకు, లోకేష్‌కు లేఖలు రాసినా స్పందించకుండా బాధితురాలు ప్రెస్‌మీట్ పెట్టిన తర్వాత ఆదిమూలంను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హేమలత, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధికి భారీగా విరాళాలు

- ఎపి జెఎసి అమరావతి రూ.120 కోట్లు విరాళం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరదలతో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యల్లో తమ వంతు బాసటగా నిలిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు దాతలు ఉదారంగా చాటుకుంటున్నారు. గురువారం సాయంత్రం వరకు సిఎం చంద్రబాబును ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో కలిసి విరాళాలు అందించిన దాతల వివరాలను ప్రభుత్వం వెల్లడించింది. ఎపి జెఎసి అమరావతి తరపున వరద బాధితులకు ఒక రోజు బేసిక్ వేతనంగా 120 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఇస్తున్నట్లు లేఖను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు గురువారం అందచేశారు. సిఎంను కలిసిన వారిలో ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, అసోసియేట్ ఛైర్మన్ టిడి ఫణి ఫేర్రాజు,క కోశాధికారి కనపర్తి సంగీతరావు, ఎపి హెడ్‌మాస్టర్స్‌అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు, ఎపి డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, ఎపి ప్రభుత్వ డాక్టర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ డి.జైదీర్, ఎపి గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎస్ఎస్ఎన్ శాస్త్రితో పాటు వివిద సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. .

ఆర్‌టిసి (ఇయు) రూ.10 కోట్లు విరాళం:

వరద బాధితుల సహాయార్థం ఆర్‌టిసి (ఎంప్లాయిస్ యూనియన్) ఉద్యోగులు ఒక రోజు మూల వేతనం సుమారు రూ.10 కోట్లను విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు లేఖను అందించినట్లు ఆర్‌టిసి ఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి నరసయ్య, సహాయ కార్యదర్శి జిఎస్ నారాయణ, విజయవాడ జోన్ ఇయు జోనల్ కార్యదర్శి వైఎస్‌రావు, ఎపిజెఎసి అమరావతి స్టేట్ జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదరరావులు తెలిపారు.

పెమ్మసాని ఫౌండేషన్ రూ.కోటి విరాళం

కేంద్ర గ్రామీణాభివృద్ధి, ప్రసారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తమ ఫౌండేషన్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటి విరాళంగా ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చంద్రశేఖర్ అందజేశారు.

మరిన్ని విరాళాలు

పేరు	మొత్తం (రూపాయల్లో)
ఎస్‌బిఐ అమరావతి సర్కిల్	5,87,00,000
(జనరల్ మేనేజరు రాజేష్‌కుమార్ పటేల్ ఆధ్వర్యంలో)	
దేవీ సీ ఫుడ్స్	1,00,00,000
కృష్ణా డెయిరీ	50,00,000
(ఛైర్మన్ చలసాని ఆంజనేయులు)	
చిగురుపాటిసాంబశివరావు(గుడిపూడి,సత్తెనపల్లి)	5,00,000
సత్తెనపల్లి నియోజకవర్గంగుడిపూడిగ్రామస్తులు	1,50,000
పిన్నిటి ఉషారాణి	5,00,000
ఎంఎస్ఆర్ ఫుడ్స్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్	5,00,000
(ఎం.శేషారావు,కాకినాడ) పి.వి. సత్యనారాయణ	1,00,000
(విజయవాడ)	
జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ఆఫ్ లా స్టూడెంట్స్(గుంటూరు)	1,00,000
ఝాన్సీరాణి	1,00,000
విజయవాడ	
ఎం.పిచ్చయ్య	1,00,000
ఎపియుడబ్ల్యుజె	50,000
గుడిపూడి మిల్క్ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ సొసైటీ	50,000
డాక్టర్ మాదవీ లత	50,000

వేలాది ఎకరాల్లో పంట నష్టం

నగరంలో వరద నీటిలో ఉన్న మునిగిపోయిన వరిపంట

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రకాశం బ్యారేజీ నుంచి రికార్డు స్థాయిలో దిగువకు వరద ప్రవాహం వెల్లువెత్తడంతో బాపట్ల జిల్లాలోని పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. వరద ప్రభావిత ప్రాంతాలుగా ఉన్న వేమూరు, రేపల్లే నియోజకవర్గాల్లోని లంకగ్రామాలు నీటిలో మునగడంతో పాటు జిల్లాలో 86 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలు గడిచిన ఐదు రోజులుగా నీటిలోనే ఉండిపోయాయి. 1,279 ఎకరాల్లో ఉద్యాన పంటలు వరద నీటిలోనే ఉరకలెత్తుతున్నాయి. అరటి, పసుపు. కంద, తమలపాకుల తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరిసాగుపై వరద తీవ్ర ప్రభావం పడింది. వేలాది ఎకరాల్లో పంట మునిగిపోయింది. మరలా దుక్కులు దున్ని సాగు చేసేందుకు వరినారు కూడా దొరకదని పలువురు రైతులు వాపోయారు. వరద తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో వ్యవసాయాధికారులు పంట నష్టం అంచనాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వ్యవసాయ, ఉద్యాన పంటల సర్వే కోసం 161 మంది వ్యవసాయ సహాయకులు సర్వేలో పాల్గొంటున్నారు. పదిలోగా సర్వే పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని ఉన్నతాధికారులు నిర్దేశించారు. 11న సామాజిక తనిఖీలో భాగంగా రైతుల నుంచి అభ్యంతరాల స్వీకరణ చేపట్టనున్నారు.

వరి రైతుకు కోలుకోలేని దెబ్బ

వరి చేను మునిగిపోయింది

శ్రీనివాసరావు, రైతు, బలుసులపాలెం, చెరుకుపల్లి మండలం

ఖర్చు, సమయం కలిసి వస్తుందని వెద పద్ధతిలో నాలుగు న్నర ఎకరాల్లో వరిసాగు చేశాను. వరద కారణంగా గడిచిన ఐదు రోజులుగా పంట నీటిలో మునిగి ఉంది. ఇప్పటికే ఎకరాకు రూ.15 వేలకు పైగా ఖర్చు చేశాను. వరద తగ్గిన తర్వాత మరలా నాట్లు వేయాలంటే వరినారు దొరకని పరిస్థితి ఉంది.

అధికారులతో సమీక్షిస్తున్న నాదెండ్ల మనోహర్

వరద ప్రాంతాల్లో నేటి నుంచి ఉచితంగా నిత్యావసరాలు

- గుర్తింపు కోసం రేషన్‌కార్డు లేదా ఆధార్ కార్డు
- మంత్రుల బృందం వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం నుంచి బాధితుల ఇళ్ల వద్దకే తీసుకెళ్లి నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నట్లు మంత్రులు పి నారాయణ, పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వరద బాధితులకు సహాయం అందించే విషయంపై విజయవాడ కలెక్టరు కార్యాలయంలో మంత్రుల బృందం గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించింది. రెవెన్యూ, మున్సిపల్, గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపయోగించాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. ఏఏ వార్డుల్లో ఎంతమంది బాధితులు ఉన్నారో వారి ఇళ్ల వద్దకే సహాయం అందించాలని స్పష్టం చేసింది. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యంతోపాటు లీటరు పామాయిల్, కేజీ పంచదార, కేజీ పప్పు, 2 కేజీలు ఉల్లిపాయలు, 2 కేజీలు బంగాళాదుంపలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. రేషన్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డులు ద్వారా గానీ థంబ్ ఇంప్రెషన్ ద్వారా గానీ పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు. గ్యాస్ కంపెనీలు కూడా సేవలందించేందుకు ముందుకు వచ్చాయన్నారు. ముంపు ప్రాంతాల్లో 12 సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గురువారం నుంచి సబ్సిడీ ధరలతో కూరగాయల విక్రయాలు మొదలయ్యాయన్నారు. విజయవాడలో ప్రస్తుతం వచ్చిన విపత్తు ఎన్నడూ లేదని, సిఎం చంద్రబాబు నేతృత్వంలో సహాయక చర్యలు పకడ్బందీగా జరుగుతున్నాయని మంత్రుల బృందం పేర్కొంది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, వైద్యారోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరు జి సృజన, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

తక్షణమే పరిహారమివ్వాలి

- రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - కొల్లిపర (గుంటూరు జిల్లా)

భారీ వరదలు కృష్ణా పరివాహక ప్రాంత రైతులకు తీరని నష్టం మిగిల్చాయని, బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య అన్నారు. గుంటూరు జిల్లా క్లొపర మండలంలో వరద ముంపునకు గురైన అత్తలూరు వారి పాలెం, వల్లభాపురం, పిడపర్తి పాలెం, మున్నంగి, కొల్లిపర, పాత బొమ్మువానిపాలెం గ్రామాల్లో రైతు సంఘం నాయకుల బృందం గురువారం పర్యటించింది. నీట మునిగిన పంటలను పరిశీలించి బాధిత రైతులు, కౌలు రైతులతో మాట్లాడి వారికి జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకుంది. అనంతరం కృష్ణయ్య, సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ.. వరదల వలన పసుపు, అరటి, కంద, కూరగాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. లక్షలు ఖర్చుపెట్టి సాగుచేసిన ఉద్యాన పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదన్నారు. వాణిజ్య పంటలకు రూ.లక్ష, మాగాణి పంటలకు రూ.30వేలు పరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ డ్రెయిన్‌లలో ఉన్న అడ్డంకులను తొలగించి మురుగు కాల్వల మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో సాగుదారులను గుర్తించి రైతు, కౌలు రైతులకు నష్టపరిహారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, నాయకులు భక్తిరెడ్డి వీరాస్వామి, బొమ్మ వెంకటరెడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

పారిశుధ్య పనులు వేగవంతం

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులను డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. వరదల పరిస్థితిపై అధికారులతో గురువారం ఆయన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రంగా ఉన్నందున పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయరుకు వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

పవన్‌కల్యాణ్‌కు వైరల్ ఫీవర్

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులందరూ వైరల్ ఫీవర్, దగ్గుతో బాధపడుతున్నట్లు జనసేన పార్టీ కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.

సిఎంకు చెక్కు అందజేస్తున్న గోసలైట్స్ మెడికల్ అకాడమీ ఛైర్మన్ నరేంద్ర బాబు

సిఎం సహాయనిధికి గోసలైట్స్ భారీ సాయం

ప్రజాశక్తి - విజయవాడ

భారీ వర్షాలు, వరదలతో ముంపునకు గురైన బాధిత ప్రజలకు మద్దతు ఇవ్వడానికి ప్రముఖ విద్యా సంస్థ గోసలైట్స్ సిఎం సహాయ నిధికి భారీ విరాళాన్ని ప్రకటించింది. గోసలైట్స్ మెడికల్ అకాడమీ ఛైర్మన్ నరేంద్ర బాబు రూ.25 లక్షలు, విద్యా సంస్థలో పని చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రూ.10 లక్షల చొప్పున సాయం అందించారు. ఈ మొత్తం విలువ చేసే చెక్కును గురువారం సిఎం నారా చంద్రబాబు నాయుడుకు అందించారు.

రూ.1.5 కోట్ల విరాళం

- సిఎంకు చెక్కు అందజేసిన ఎంపి మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1.50 కోట్ల విరాళాన్ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి అందజేశారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండలోని పెరల్ డిస్టిల్లరీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ తరపున విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రిని కలసి విరాళం చెక్కును అందజేశారు. మాగుంట సుబ్బరామరెడ్డి అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

టిటిడి ఉద్యోగుల ఒకరోజు వేతనం సాయం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విజయవాడ వరద బాధితులకు సహాయార్థం టిటిడి ఉద్యోగుల ఒకరోజు మూల వేతనాన్ని అందిస్తున్నట్లు టిటిడి ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు ఆ సంఘం నాయకులు టిటిడి ఇఒ శ్యామలరావును కలిసి ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. సెప్టెంబర్ నెల మూలవేతనంలో ఒకరోజు వేతనాన్ని వసూలు చేసి సిఎం సహాయనిధికి పంపించాలని విన్నవించారు. అడ్వాన్స్‌గా చెక్కు రూపంలో ఇవ్వాలని కోరారు. ఒకరోజు వేతనం దాదాపు రూ. రెండు కోట్లు ఉంటుందని సంఘం నాయకులు తెలిపారు. ఇఒను కలిసిన వారిలో టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, గంపల వెంకటరమణ రెడ్డి, ప్రసాద్‌రావు, భాస్కర్, రామచంద్ర, వాసు, నాగార్జున, ఆంజనేయులు, ముని వెంకటరెడ్డి, ఇందిర, కల్పన ఉన్నారు.

ఉక్కుపై తుక్కు కుట్రలు

- 19 వేల ఉద్యోగుల నుంచి 8 వేలకు పడిపోనున్న 'మేన్ పవర్'
- 2500 మంది విఆర్ఎస్ పేర ఉద్వాసనకు రంగం సిద్ధం
- 500 మంది డిప్యుటేషన్‌పై నాగర్‌నార్‌కు
- ఈ ఏడాది 1400 మంది రిటైర్మెంట్‌తో స్టీల్ ఉత్పత్తిపై మరింత ప్రభావం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రయివేటీకరణ దిగ్బంధంలో మరింతగా కూరుకుపోతోంది. ప్లాంట్‌ను ముంచేయడానికి గడిచిన మూడేళ్లుగా కాషాయ సర్కారు పన్నని పన్నాగం అంటూ లేదు. తాజాగా ఉక్కు కర్మాగారంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఉద్యోగులు, కార్మికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. కేంద్ర సర్కారు.. ఉక్కును తుక్కుగా మార్చేందుకు అన్ని అవకాశాలనూ పరిశీలిస్తున్నట్లు తేటతెల్లమైంది. కేంద్రం, రాష్ట్రంలోని కూటమి నేతలు ప్లాంట్‌ను చక్కదిద్దుతామని చెప్పి 3 నెలలు దాటిపోయింది. అనుక్షణం... కేంద్రం ప్రయివేటీకరణకు అనుగుణంగా వ్యవహారాలను చక్కబెట్టే యత్నాల్లో నిమగ్నమైంది. దీంతో 19 వేల పైచిలుకున్న స్టీల్ కార్మికుల సంఖ్య ఈ ఏడాది చివరి నాటికి 8 వేలకు దిగజారిపోయే పరిస్థితులు వచ్చాయి. ఉత్పత్తిపై ఇది తీవ్ర దుష్ప్రభావం చూపనుందని స్టీల్ కార్మికవర్గం ఆవేదనకు గురవుతోంది. కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి 2 నెలల క్రితం విశాఖకు విచ్చేసి అన్నీ 45 రోజుల్లో చక్కదిద్దబడతాయని, ప్లాంట్ ప్రయివేటీకరణ ప్రశ్నేలేదని ప్రకటించి వెళ్లారు. ఆ తర్వాత నుంచీ పరిణామాలు చూస్తే 2025 నాటికి 2500 మందికి విఆర్ఎస్ పేరుతో ఉద్వాసన పలికేందుకు కేంద్రంలోని బిజెపి సర్కారు సిద్ధమైంది. ఇందుకోసం రూ.1260 కోట్లు సిద్ధం చేసినట్లు యాజమాన్యం ప్రకటించింది. నాగర్‌నార్ స్టీల్‌ప్లాంట్‌లో సాంకేతికంగా అనుభవజ్ఞులైన కార్మికులు లేరని వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి కార్మికులను పంపించాలని కేంద్రం కోరిన వెంటనే విశాఖ యాజమాన్యం 500 మందిని డిప్యుటేషన్‌పై పంపేయాలని నిర్ణయం చేయడం చూస్తే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఖాళీ అయిపోతుందన్నది వెల్లడవుతోంది.

3 ఫర్నేస్‌ల్లో నడుస్తున్నది ఒక్కటే..

ప్లాంట్‌లోని 3 ఫర్నేస్‌లకుగానూ ఒక్కటే నడుస్తోంది. రోజుకు 21 వేల మిలియన్ టన్నులు ఉత్పత్తి కావాల్సి ఉండగా ఈ నెల 1 నుంచి 4వ తేదీ వరకూ రోజుకు 6 వేల టన్నులే ఉత్పత్తి కావడం ప్లాంట్ మనుగడ తీవ్ర అగాథంలో పడిపోయినట్టయింది. సాంకేతిక పరిజ్ఞానంగల 500 మంది కార్మికులను నాగర్‌నార్ స్టీల్‌ప్లాంట్‌కు పంపేందుకు వారికి ఇక్కడ ఇస్తున్న జీతం కంటే 10 శాతం అదనంగా ఇస్తామని కేంద్రం ఎర వేసింది. ఇక్కడ ఉండి కష్టాలు పడేకంటే అక్కడకు పోవడమే మేలు అనుకుంటున్నారు.

2 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు గంగవరంలోనే...

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన 2 లక్షల టన్నుల కోల్ నిల్వలు ఇప్పటికీ గంగవరం పోర్టులోనే ఉండిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదు. విశాఖ నుంచి 5 లక్షల మెజారిటీతో గెలిచిన ఎంపి శ్రీభరత్ సైతం దీనిపై మాట్లాడడం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు పట్టడంలేదు. ఈ వైఖరి ఉక్కు ఉత్పత్తిని దెబ్బతీస్తోంది. ప్లాంట్‌లోని ఆఫీసర్లకు జీతాల్లో 6 శాతం యాజమాన్యం కోత పెట్టేసింది. టౌన్‌షిప్‌లో ఉన్న కార్మికులు, ఉద్యోగులకు యూనిట్‌కి 40 పైసలు మాత్రమే వసూలు చేసే ఛార్జీలను ఇప్పుడు యాజమాన్యం రూ.8కు పెంచేసింది. 6 నెలల బకాయిలకు ఎపిఇపిడిసిఎల్ తాజాగా యాజమాన్యానికి లేఖ రాసింది. ఇవన్నీ విశాఖ ఉక్కును క్రమంగా తుక్కుగా చేసే నిర్ణయాలేనని వైజాగ్ స్టీల్ కార్మికవర్గం తీవ్ర స్థాయిలో మండిపడుతోంది. 19 వేల మంది కార్మికుల్లో ప్రస్తుతం 12500 మందికి కుదించగా 2500 మంది విఆర్ఎస్, 500 మంది డిప్యుటేషన్, ఈ ఏడాది చివర నాటికి 1400 మంది రిటైర్మెంట్‌తో ప్లాంట్ ఖాళీ అయిపోనుంది.

ప్రయివేటీకరణ కుట్రలను తిప్పికొడదాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తోన్న కుట్రలను ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు కెఎస్ఎన్.రావు, జె.రామకృష్ణ పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1302వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తు ఆందోళనకరంగా తయారైందని తెలిపారు. ఉత్పత్తి రోజురోజుకూ తగ్గిపోతోందని, బ్యాటరీల పరిస్థితి దిగజారుతోందని అన్నారు. సమయానికి ముడి సరుకు, కోకింగ్ కోల్‌ను అందించకుండా కేంద్రం కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్లాంట్ పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి ఉందని అన్నారు.

1100 కిలోల గంజాయి డంప్ లభ్యం

ప్రజాశక్తి - సీలేరు (అల్లూరి జిల్లా)

ఆంధ్ర - ఒడిశా సరిహద్దులో కూంబింగ్ నిర్వహిస్తున్న ఒడిశా పోలీసులకు 1100 కిలోల గంజాయి డంప్ గురువారం లభ్యమైంది. ఒడిశా పోలీసుల కథనం ప్రకారం.. మల్కన్‌గిరి జిల్లా కలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలోని పప్పులూరులో మావోయిస్టుల కదలికలు ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో వారు గాలింపు చర్యలు చేపడుతుండగా కేందుగూడ అటవీ ప్రాంతంలో డంప్ లభ్యమైంది. దీన్ని బాంబు స్క్వాడ్ బృందం తెరవగా అందులో గంజాయి కనిపించింది. డంప్‌లోకి గంజాయి ఎలా వచ్చింది ? అన్న కోణంలో విచారణ జరుపుతున్నట్టు కలిమెల పోలీసులు వెల్లడించారు.

శ్రీశైలంలో నకిలీ ఆర్ఎస్ఐ అరెస్ట్

ప్రజాశక్తి - శ్రీశైలం

రిజర్వు సబ్-ఇన్‌స్పెకర్ (ఆర్ఎస్ఐ)గా చెప్పుకుంటూ దందాలకు పాల్పడుతున్న వరంగల్‌కు చెందిన ప్రశాంత్‌ని అరెస్ట్ చేసినట్లు శ్రీశైలం సిఐ ప్రసాదరావు తెలిపారు. ఈ వివరాలను విలేకరుల సమావేశంలో సిఐ వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. ఈ నెల 1న శ్రీశైల క్షేత్రంలో తనకు ప్రోటోకాల్ దర్శనం, రూమ్ కావాలని పోలీసులను ప్రశాంత్ కోరారు. అయితే అతని ప్రవర్తనపై అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బటయపడింది. తెలంగాణ రాష్ట్రం రాచకొండ పరిధి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైందనే విషయం విచారణలో తేలిందని సిఐ తెలిపారు.

నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామని చెప్పారు. చదువుకొనే రోజుల్లో పోలీసులతో పరిచయం పెంచుకొని వాళ్లతో ఫొటోలు దిగి బయట వ్యక్తులతో ఆర్ఎస్ఐ అని చెప్పుకుంటూ దందాలు చేస్తూ ఉండేవాడని సిఐ తెలిపారు.

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 'పొన్నవోలు'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. వైసిపికి చెందిన లీగల్ సెల్‌ను బలోపేతం చేయడం, పార్టీకి న్యాయ సేవలను అందించేందుకు గానూ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు వైసిపి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే జగన్‌కు పార్టీ నిర్మాణంలో సలహాదారుగా ఆళ్ల మోహన్‌సాయిదత్, కృష్ణా జిల్లాకు చెందిన వేణుగోపాలకృష్ణ మూర్తి వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. రాష్ట్రంలోని కులాలకు చెందిన 41 అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమించారు.

సెబీ చీఫ్‌పై ధిక్కార స్వరం

- మాధబి రాజీనామా చేయాల్సిందే
- ప్రధాన కార్యాలయం ముందు ఉద్యోగులు తీవ్ర నిరసన

ముంబయి : అదానీ విదేశీ పెట్టుబడి సంస్థలతో అంటకాగుతున్నారనే తీవ్ర ఆరోపణలతో సతమతమవుతోన్న సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరి బచ్‌కు.. తాజాగా సొంత ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. మాధబి రాజీనామాను డిమాండ్ చేస్తూ 200 పైగా ఉద్యోగులు నిరసనకు దిగారు. సెబీలో విధి నిర్వహణ పరిస్థితులపై ఆమెపై ఉద్యోగులు ఆర్థిక శాఖకు చేసిన ఫిర్యాదుపై సెబీ ఖండిస్తూ ప్రకటన చేసిన మరుసటి రోజే ఉద్యోగుల నుంచి మరింత ధిక్కారస్వరం రావడం విశేషం. గురువారం ముంబయిలోని సెబీ ప్రధాన కార్యాలయం ముందు దాదాపు రెండు గంటల పాటు నిరసన కొనసాగింది. నిరసన తర్వాత ఉద్యోగులు తిరిగి విధుల్లోకి వెళ్లారు. మాధబి నాయకత్వంలో పని సంస్కృతి పూర్తిగా దెబ్బతిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అవాస్తవ లక్ష్యాలను విధించడంతో తమ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఉద్యోగులు ఆర్థిక శాఖకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సెబీలో దాదాపు 1,000 మంది గ్రేడ్ ఎ మరియు అంతకంటే ఎక్కువ (అసిస్టెంట్ మేనేజర్ మరియు అంతకంటే ఎక్కువ) అధికారులు ఉన్నారు. వారిలో సగం మంది అంటే దాదాపు 500 మంది ఆగస్టు 5న ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపిన లేఖపై సంతకం చేశారు. కాగా.. తమ ఫిర్యాదుపై ఉన్నతస్థాయి అధికారులు చేస్తున్న వక్రీకరణకు వ్యతిరేకంగా, తమ ఐఖ్యతను ప్రదర్శించడమే లక్ష్యంగా ఈ నిరసన చేపట్టినట్లు ఉద్యోగులు స్పష్టం చేశారు. సెబీ ఉద్యోగులపై అసత్యాలు ప్రచారం చేస్తూ విడుదల చేసిన పత్రికా ప్రకటనను ఉపసంహరించు కోవాలని.. సెబీ ఛైర్‌పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. సెబీ చరిత్రలోనే ఈ తరహాలో తమ బాస్‌పై అధికారులు లేఖ రాయడం తొలిసారి కాగా.. పైగా ప్రధాన కార్యాలయం ముందు నిరసనకు దిగడంతో పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

రాపిడోకు రూ.1680 కోట్ల నిధులు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో తాజాగా వెస్ట్ బ్రిడ్జ్ క్యాపిటల్ నేతృత్వంలో నిర్వహించిన ఇ-ఫండింగ్ రౌండ్‌లో 200మిలియన్ డాలర్ల (రూ.1680 కోట్లు) నిధుల్ని సమకూర్చుకుంది. దీంతో కంపెనీ విలువ 1.1 బిలియన్ డాలర్లకు చేరడంతో యనికార్న్ క్లబ్‌లో చేరింది. తాజా ఫండింగ్ రౌండ్‌లో థింక్ ఇన్వెస్ట్‌మెంట్, ఇన్వస్ ఆపర్చునిటీస్, నెక్సస్ వెంచర్‌తో పాటు అనేక సంస్థలు పాల్గొన్నాయి. సేకరించిన నిధులను కంపెనీ కార్యకలాపాలకు, ప్లాట్‌ఫామ్‌లో సాంకేతికను అప్‌గ్రేడ్ చేసేందుకు, డెలివరీ సేవల్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించనున్నట్లు ర్యాపిడో తెలిపింది.

यूनियन बैंक ऑफ इंडिया — భారత సర్కార్ का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1) శ్రీమతి షేక్ నజ్‌నీన్, భర్త : అబ్దుల్ రషీద్, ఫ్లాట్ నెం. 303, డి.నెం. 381, 2వ ఫ్లోర్, కార్తికేయ రెసిడెన్సీ, పెద్దపలకలూరు, గుంటూరు - 522006. **కో-అప్లికెంట్ : 2) శ్రీ అబ్దుల్ రషీద్,** తండ్రి : సిలార్, ఫ్లాట్ నెం.303, డి.నెం. 381, 2వ ఫ్లోర్, కార్తికేయ రెసిడెన్సీ, పెద్దపలకలూరు, గుంటూరు - 522006. **కో-అప్లికెంట్ / తనఖాదారు : 3) శ్రీ షేక్ సర్వేష్ అహ్మద్,** తండ్రి : అబ్దుల్ రషీద్, ఫ్లాట్ నెం. 303, డి.నెం. 381, 2వ ఫ్లోర్, కార్తికేయ రెసిడెన్సీ, పెద్దపలకలూరు, గుంటూరు - 522006.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి షేక్ నజ్‌నీన్ గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-01-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 17-04-2019** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-01-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి : శ్రీమతి షేక్ నజ్‌నీన్ గారి పేరిట గుంటూరు-522005, తురకపాలెం రోడ్డు, ప్రగతి నగర్, డోర్ నెం. 121-35, పెద్దపలకలూరు డి.నెం. 381 వద్ద 1190.00 చ॥అ॥ ల విస్తీర్ణంలో కార్తికేయ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ నందు 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 303కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, మెట్లు మరియు కామన్ కారిడార్ (సేల్ డీడ్ నెం. 6644/2017)

తేది : 03-09-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया — భారత సర్కార్ का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ హనుమశ్రీ ఇండస్ట్రీస్, ప్రొ॥ శ్రీ కేశినేని ఆంజనేయులు, డి.నెం. 9-210, లక్ష్మీ రైస్ మిల్ ప్రక్కన, అంగలకుదురు, తెనాలి మండలం, గుంటూరు జిల్లా. **తనఖాదారు : 2) కుమారి కేశినేని జ్యోతి** (సిస్టర్ ఆఫ్ ప్రొప్రయిటర్) డి.నెం. 32-7-6, ఆలపాటి వారి వీధి, సుల్తానాబాద్, తెనాలి, గుంటూరు జిల్లా - 522201. **కో-ఆబ్లిగెంట్ / తనఖాదారులు : 3) కుమారి కేశినేని జ్యోతి** (సిస్టర్ ఆఫ్ ప్రొప్రయిటర్) డి.నెం. 32-7-6, ఆలపాటి వారి వీధి, సుల్తానాబాద్, తెనాలి, గుంటూరు జిల్లా - 522201. **4) శ్రీ కేశినేని రవికుమార్,** డి.నెం. 32-7-6, ఆలపాటి వారి వీధి, సుల్తానాబాద్, తెనాలి, గుంటూరు జిల్లా - 522201.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి కుమారి కేశినేని జ్యోతి గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-01-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 25-04-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-01-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి : కుమారి కేశినేని జ్యోతి గారి పేరిట గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి మండలం, సమీప డి.నెం. 31-7-29/ఎ, తెనాలి సర్వే నెం. 132/2, తెనాలి గ్రామం (తెనాలి మున్సిపాలిటీ ఎక్స్‌టెన్షన్ ఏరియా) సుల్తానాబాద్ వద్ద 260 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ ల్యాండ్. **హద్దులు : తూర్పు :** ఇన్నమూరి యోగేశ్వరమ్మ గారికి చెందిన స్థలము - 40.0 అ॥, **దక్షిణం :** కన్నెగంటి ఆంజనేయులు మరియు ఇతరులకు చెందిన స్థలము - 59.7 అ॥, **పడమర :** డొంక - 38.4 అ॥, **ఉత్తరం :** తూనుగుంట్ల శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి - 59.8 అ॥, (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 158/2004)

తేది : 03-09-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

మణిపూర్ మళ్లీ ఉద్రిక్తం

నివురు గప్పిన నిప్పులా ఉన్న మణిపూర్ మళ్లీ రాజుకుంది. ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని భయాందోళనలు ఆ రాష్ట్ర ప్రజలను వెన్నాడుతున్నాయి. ఆది, సోమవారాల్లో కొన్ని గ్రామాలపై డ్రోన్లతో దాడులు జరగటంతో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుకీ, మెయితీ తెగల పోటాపోటీ ప్రదర్శనలు, తమ తమ డిమాండ్ల పునరుద్ఘాటన మళ్లీ తెర మీదికి వచ్చి, పరిస్థితిని ఉద్రిక్తభరితం చేస్తున్నాయి.

డబుల్ ఇంజను ప్రభుత్వాలు ఉంటే రాష్ట్రాన్ని అభివృద్ధితో ఆకాశానికి చేరుస్తామని డాంబికాలు పలికే బిజెపి ... మణిపూర్‌లో 2022 నుంచీ ఏలుబడిలో ఉంది. అప్పుడూ ఇప్పుడూ కూడా కేంద్రంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఎనే అధికారంలో ఉంది. కానీ, ఈ డబుల్ ఇంజను పాలకులు మణిపూర్‌కి ఏ మేలూ చేయకపోగా, తెగల మధ్య ఉన్న విభేదాలను విద్వేష విధ్వంస స్థాయికి తీసుకెళ్లారు. కొండల్లో నివాసం ఉంటూ అభివృద్ధికి దూరంగా ఉన్న కుకీల ప్రయోజనాలకు భంగం కలిగించే విధానాలకు, నినాదాలకు కాషాయ పార్టీ బహిరంగంగానే కొమ్ము కాచింది. రాష్ట్రం మొత్తానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించాల్సిన బీరేన్ సింగ్ మెయితీల ప్రతినిధిగానే అనేక సందర్భాల్లోనూ వ్యాఖ్యానించి, కుకీల్లో అభద్రతను పెంచాడు. మెయితీలకు గిరిజన గుర్తింపు ఇవ్వొద్దన్న డిమాండుతో ప్రదర్శనలు జరిపిన కుకీలపై రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యహరించింది. సరిగ్గా 16 నెలల క్రితం కుకీ గ్రామాలపైనా, కుకీ తెగ మహిళల పైనా అల్లరిమూకలు సభ్యసమాజం తలదించుకునేంత అమానవీయంగా హత్యలకు, అత్యాచారాలకు, మూకుమ్మడి దాడులకు, దహనాలకు పాల్పడినా, బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదు. బాధిత మహిళలు, పురుషులూ పోలీసుల శరణు కోరినా రక్షణ దొరకలేదు. ముష్కర మూకల దాడులూ, దౌర్జన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా నివారించే ప్రయత్నం చేయలేదు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వమూ ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరించారన్న విమర్శలు అప్పట్లోనే పెద్దఎత్తున వచ్చాయి. ఈ అనుమానాలను బలపరుస్తూ, ఇటీవల ముఖ్యమంత్రి సంభాషణల ఆడియో టేపులు వెలుగు చూసి, కలకలం సృష్టించాయి. మెయితీయులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోబోతున్నట్టు వార్తలు వెలువడి, కుకీల్లో ఆందోళన పెరగటానికి కారణమయ్యాయి.

ప్రపంచమంతా దిగ్భ్రాంతి చెందిన అమానవీయ సంఘటనలు మణిపూర్‌లో జరిగినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ తగిన విధంగా స్పందించలేదు. దేశంలోని వివిధ ప్రాంతాల్లోనూ, వివిధ దేశాల్లోనూ విస్తృతంగా పర్యటించే ప్రధాని మోడీ ఇంతవరకూ మణిపూర్‌ని సందర్శించలేదు. బాధితులను పరామర్శించలేదు. ప్రతిపక్షాలు పెద్దపెట్టున పార్లమెంటులో నినదించినా, నిరసన వ్యక్తం చేసినా మణిపూర్ పరిస్థితులను మెరుగుపర్చటానికి నిర్దిష్ట కార్యాచరణకు పూనుకోలేదు. గతేడాది మే నాటి దమనకాండ కారణంగా సర్వం కోల్పోయిన వేలాదిమంది ఇప్పటికీ సహాయక శిబిరాల్లోనే తలదాచుకుంటున్నారు. చాలామంది రాష్ట్రాన్ని విడిచిపెట్టి, ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. విద్వేష మూకల దాడుల కారణంగా చదువులను సగంలోనే వదిలేసి, పారిపోయిన యూనివర్సిటీ విద్యార్థులు తిరిగి చేరలేదు. అల్లర్లలో ఆచూకీ లేకుండా పోయిన అనేకమంది గురించి వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకూ ఏ సమాచారమూ లేదు. "మా బిడ్డ ప్రాణాలతో లేదని మాకు తెలుసు. కనీసం ఆ విషయాన్ని నిర్ధారించండి. సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరుపుకునే అవకాశం కల్పించండి." అని ఉమన్ అనే ఓ తండ్రి ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగుతుండడం పాలకుల నిర్వాచీతనానికి ఒక నిదర్శనం.

కలిసి జీవించాల్సిన ప్రజల మధ్య ఏ కారణం చేత విభేధాలు ఏర్పడ్డా ప్రభుత్వాలు జోక్యం చేసుకొని, సయోధ్య కుదిర్చే చర్యలను చేపట్టాలి. శాంతి, సామరస్యం నెలకొనేలా కృషి చేయాలి. మైనార్టీ - మెజార్టీ అనే సంకుచిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి కోసం మాత్రమే పనిచేస్తే అది దేశ ప్రయోజనాలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తుంది. ఈశాన్యాన సరిహద్దు రాష్ట్రంగా ఉన్న మణిపూర్‌లో శాంతిభద్రతలు, ప్రజల సమైక్య జీవనం చాలా అవసరం. అల్లర్లకు ఆజ్యం పోసేలా కాక శాంతి సామరస్యాలు నెలకొల్పేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపట్టాలి.



పెట్టుబడిదారుల లాభాపేక్ష, వారి మధ్య పోటీ వల్ల... పెట్టుబడి కేంద్రీకరణ, ఉపయోగంలో అస్థిరత చోటు చేసుకుని రోజురోజుకూ తీవ్రమైన ఆర్థిక మాంద్యాలు ఏర్పడ్డానికి దారితీస్తుంది. ఈ పోటీ చివరికి శ్రమ వ్యర్థం కావడానికి కారణమౌతుంది. ఆ మేరకు వ్యక్తుల సామాజిక చైతన్యం నీరుగారిపోవడానికి కూడా అది దారితీస్తుంది.

- ఆల్బర్ట్ ఐన్‌స్టిన్,
ప్రసిద్ధ శాస్త్రవేత్త.

నివాళి

అరుణ తార ఆర్.ఎస్

బి.వి. రాఘవులు

> దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ పొందిన జయాపజయాలు, వాటి పర్యవసానాలు ఆర్.ఎస్ జీవితాన్ని కూడా అన్ని మలుపులూ తిప్పాయి. పోరాటాలు, ఉద్యమాలు, వర్గ రాజకీయాలు కమ్యూనిస్టు ఉద్యమానికి బలాన్ని, ప్రజా పునాదిని ఇస్తాయి. మితవాదం, అతివాదం, రాజకీయ అవకాశవాదం ఉద్యమాన్ని నిర్వీర్యం చేసి, ప్రజా పునాదిని బలహీనం చేస్తాయి. ఆంధ్రాలో, తెలంగాణలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఎదురైన విషాద అనుభవం ఇదే. 1955 ఎన్నికల కాలం నుండి ఏదో రూపంలో ఈ మూడు జాడ్యాలు కమ్యూనిస్టు ఉద్యమాన్ని పీడిస్తూనే వచ్చాయి. వీటికి వ్యతిరేకంగా నిలబడి ప్రజా ఉద్యమాన్ని, కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం కూడా మరోవైపు జరుగుతూనే వచ్చింది. ఇప్పటికీ కమ్యూనిస్టు ఉద్యమం రెండు రాష్ట్రాల రాజకీయాల్లో రాజకీయ ప్రాధాన్యతను కలిగివున్నదంటే కమ్యూనిస్టు పార్టీ పోరాట వారసత్వాన్ని కార్యకర్తలు, నాయకులు కొనసాగిస్తున్నందు వల్లనేనని కామ్రేడ్ ఆర్.ఎస్ జ్ఞాపకాలను పరిశీలిస్తే స్పష్టమౌతుంది.

పార్టీ శ్రేణులు ఆప్యాయంగా ఆర్.ఎస్ గా పిలుచుకునే కామ్రేడ్ రుద్రరాజు సత్యనారాయణరాజు గారు 90వ పడిలో ప్రవేశించారు. శరీరం బలహీన పడుతున్నా మానసికంగా ఏ మాత్రం చెక్కుచెదరకుండా ఉద్యమంలో చురుగ్గా ఉండడానికి ఉత్సాహంతో, తపనతో ఆతృతపడుతూనే వున్నారు. తన ఉద్యమ జీవితంలో ఎన్ని అవాంతరాలొచ్చినా, ఎన్ని ఆటుపోట్లు వచ్చినా, ఎంత నిర్బంధాన్ని, చెరసాల జీవితాన్ని ఎదుర్కోవలసి వచ్చినా మొక్కవోని దీక్షతో కమ్యూనిస్టు ఉద్యమం కోసం జీవితాన్ని ధారపోయటం అందరికీ ఉత్తేజకరం, ఉత్ప్రేరకం.

తెల్లని దుస్తులతో సన్నగా, పొడవుగా రివటలాగ వుండే ఆర్.ఎస్ ది ఎంతమందిలో వున్నా కొట్టొచ్చినట్లుగా అందరి దృష్టిని ఆకర్షించే రూపం. కలుపుగోలుతనం, చురుకుదనం, సమరశీలత, ఆవేశం, సమసమాజ ఆశయం పెనవేసుకుపోయిన ప్రజల మనిషి ఆర్.ఎస్.

కృష్ణా, గోదావరి తీర ప్రాంతంలో జాతీయోద్యమం ఉవ్వెత్తున సాగుతున్న కాలంలో, రైతాంగ ఉద్యమం ప్రభంజనంలా పెరుగుతున్న రోజులలో ఆర్‌ఎస్ ఉద్యమాల వైపు, రాజకీయాల వైపు ఆకర్షించబడ్డారు. ఉద్యమాల నిర్వహణలో కాంగ్రెస్ అనుసరిస్తున్న సాచివేత వైఖరిని అంగీకరించలేక ప్రత్యామ్నాయ ఆలోచనల వైపు యువతరం మళ్ళుతున్న రోజుల్లో అనేకమంది యువకులు సమసమాజ ఆశయం వైపు, కమ్యూనిస్టు పార్టీ వైపు మొగ్గు చూపారు. అటువంటి రెండో తరం యువ కార్యకర్తల్లో ఆర్.ఎస్ ఒకరు. అంతకు ముందు తరం చేసిన అసమాన త్యాగాలు, కృషి, పోరాటాల ఫలితంగా ఆనాడు గోదావరి, కృష్ణా డెల్టాలో కమ్యూనిస్టు ఉద్యమం, రైతాంగ ఉద్యమం, విద్యార్థి ఉద్యమం, సాంస్కృతిక ఉద్యమం అజేయమైన శక్తిగా ఆవిర్భవించాయి. ఈ అసమాన కృషి, త్యాగాల మూలంగానే కమ్యూనిస్టు పార్టీకి సామాన్య ప్రజలు 1946, 1955 ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారు.

ఈ కాలంలో గ్రామసీమల్లో భూస్వాములు, పోలీసులు కుమ్మక్కై, కమ్యూనిస్టులను వేటాడి, వేధించిన తీరును కామ్రేడ్ ఆర్.ఎస్ కు ఎదురైన నిర్బంధం చూస్తే కమ్యూనిస్టు ఉద్యమం ఎటువంటి ఆటుపోట్లను ఎదుర్కొన్నదో అవగతమవుతుంది. ఆర్.ఎస్ లాంటి యువకులు ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఎన్నో అసమాన త్యాగాలు చేశారు. ప్రజల కోసం ఎంతటి కష్టాలకైనా ఎదురొడ్డే కమ్యూనిస్టులను ప్రజలు ఎంత ఆదరిస్తారో, కడుపులో పెట్టుకొని రక్షించుకుంటారో, తమ కోసం అసమాన త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీకి ఎలా అండగా ఉంటారో ఆర్.ఎస్ ప్రస్తావించిన ఘటనలు మనకు తెలుపుతాయి.

క్షేత్ర స్థాయిలో, గ్రామ స్థాయిలో వర్గ సమరం ఎలా నిరంతరం జరుగుతుందో, వర్గ రాజకీయ పోరాటాలతో కుల వ్యవస్థ ఏ రూపంలో మేళవించబడుతుందో ఆర్.ఎస్ స్వగ్రామమైన చించినాడలో జరిగిన పరిణామాలు మనకు వెల్లడిస్తాయి. కూలి పోరాటాలు, రైతాంగ పోరాటాలపై ఆధారపడి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ బలపడింది. సామాజికంగా అగౌరవానికి, అణిచివేతకు గురయ్యే తరగతులకు సమానత్వ కాంక్షను పెంపొందించటం, దానికోసం నిలబడటం మూలంగా కమ్యూనిస్టు పార్టీ బలహీన వర్గాలలో వేళ్ళూనుకున్నది. గ్రామ పంచాయితీ పాలనను ప్రజలకు దగ్గరగా, సామాన్య ప్రజలకు అనుకూలంగా, అవినీతి రహితంగా 65 సంవత్సరాల పాటు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు నిర్వహించటం ద్వారా గ్రామ పాలనకు భూస్వాములను దూరంగా ఉంచగలిగింది. గ్రామ ఆధిపత్యాన్ని దక్కించుకునేందుకు భూస్వామ్య పెత్తందారులు ఎన్ని కుయుక్తులు పన్నినా, కుట్రలు చేసినా, కులాల మధ్య, కుటుంబాల మధ్య తగాదాలు పెంచాలని చూసినా ప్రధాన నాయకులను, కార్యకర్తలను భౌతికంగా తొలగించాలని దాడులు చేసి ముగ్గురిని పొట్టనబెట్టుకున్నా గ్రామ పార్టీ కార్యకర్తలు ధైర్య సాహసాలతో అన్ని కుట్రలనూ ఎదుర్కొని ప్రజా ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు పోయినందున చించినాడ ఇప్పటికీ కమ్యూనిస్టులకు కంచుకోటగానే మిగిలి వున్నది. ఈ చించినాడ రాజకీయ విజయంలో కామ్రేడ్ ఆర్‌ఎస్ కీలక పాత్ర నిర్వహించారు. చించినాడ రాజకీయ పోరాట చరిత్ర రాయగల్గితే ప్రజా కార్యకర్తలకు ఒక పెద్ద రాజకీయ పాఠంగా ఉపయోగపడుతుంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ పొందిన జయాపజయాలు, వాటి పర్యవసానాలు ఆర్.ఎస్ జీవితాన్ని కూడా అన్ని మలుపులూ తిప్పాయి. పోరాటాలు, ఉద్యమాలు, వర్గ రాజకీయాలు కమ్యూనిస్టు ఉద్యమానికి బలాన్ని, ప్రజా పునాదినిస్తాయి. మితవాదం, అతివాదం, రాజకీయ అవకాశవాదం ఉద్యమాన్ని నిర్వీర్యం చేసి, ప్రజా పునాదిని బలహీనం చేస్తాయి. ఆంధ్రాలో, తెలంగాణలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఎదురైన విషాద అనుభవం ఇదే. 1955 ఎన్నికల కాలం నుండి ఏదో రూపంలో ఈ మూడు జాడ్యాలు కమ్యూనిస్టు ఉద్యమాన్ని పీడిస్తూనే వచ్చాయి. వీటికి వ్యతిరేకంగా నిలబడి ప్రజా ఉద్యమాన్ని, కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం కూడా మరోవైపు జరుగుతూనే వచ్చింది. ఇప్పటికీ కమ్యూనిస్టు ఉద్యమం రెండు రాష్ట్రాల రాజకీయాల్లో రాజకీయ ప్రాధాన్యతను కలిగివున్నదంటే కమ్యూనిస్టు పార్టీ పోరాట వారసత్వాన్ని కార్యకర్తలు, నాయకులు కొనసాగిస్తున్నందు వల్లనేనని కామ్రేడ్ ఆర్.ఎస్ జ్ఞాపకాలను పరిశీలిస్తే స్పష్టమౌతుంది. ఒకప్పుడు కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్ర భాగాన ఉన్న గోదావరి జిల్లాల్లో క్రమేణా ప్రజాపునాది బలహీన పడటంలో అతివాద, మితవాద ధోరణులు ఎటువంటి హానికర పాత్రను పోషించాయో ఆర్‌ఎస్ జ్ఞాపకాల్లో మనం స్థూలంగా గమనించవచ్చు. ఇప్పటికీ ఆ ఎదురు దెబ్బల నుండి కమ్యూనిస్టు ఉద్యమం కోలుకోలేదు. నేటి తరం కార్యకర్తలు ఆర్.ఎస్ నాటి యువతరం కార్యకర్తల వలె కృషి చేస్తేనే పాత వైభవాన్ని మనం తిరిగి పొందడం సాధ్యమవుతుంది.

కామ్రేడ్ ఆర్.ఎస్ చించినాడ గ్రామ సర్పంచిగానే కాకుండా శాసనసభ్యుడిగా కూడా అసెంబ్లీలో మంచి కృషి చేశారు. శాసనసభను ప్రజా పోరాటం చేస్తున్న ప్రజల వాణిని అటు ప్రభుత్వం దృష్టికి, ఇటు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు శాసనసభను ఉపయోగించుకున్నారు. ఆ విధంగా ప్రజా పోరాటాలకు ఎంతో వెన్నుదన్నుగా నిలిచారు. పార్లమెంటరీ పదవులను వ్యక్తిగత సౌకర్యాల కోసం ఆర్థిక స్వలాభం కోసం వినియోగించుకోవడం పరమావధిగా భావించే బూర్జువా పార్టీల ప్రతినిధుల మాదిరిగా కాకుండా వ్యవహరించటం కమ్యూనిస్టులకు సాధారణ విషయంగా వుండాలి. కానీ, కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటరీ అవకాశవాదానికి గురైనప్పుడు కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు కూడా బూర్జువా ప్రజాప్రతినిధుల మాదిరిగానే వ్యవహరించటం జరుగుతుంది. ఈ పరిస్థితి కమ్యూనిస్టు పార్టీ జవసత్వాలను పీల్చేసి, ప్రజాపునాదిని బలహీనపరుస్తుంది. గత రెండు మూడు దశాబ్దాల్లో ముఖ్యంగా బూర్జువా పార్టీలతో నిరంతరం పొత్తులు సుదీర్ఘ కాలం కొనసాగించిన చోట, అధికారంలో ఎక్కువ కాలం ఉన్నచోట ప్రజా ప్రతినిధుల పనితీరు దిగజారడాన్ని, బూర్జువా జీవనశైలి ప్రభావం పడడాన్ని చూడగలం. ఈ జాడ్యానికి దూరంగా ఉండడం ఎలాగో ఆర్.ఎస్ అనుభవం మనకు నేర్పుతుంది.

కామ్రేడ్ ఆర్.ఎస్ సమరశీల రాజకీయ జీవితం నేటి యువతరానికి ఎంతో ఉత్తేజాన్నిస్తుంది. మాస్‌లైన్, ప్రజా మార్గాన్ని పార్టీలో పునరుద్ధరణ చేయాలని, పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా పార్టీ స్వతంత్ర పునాదిని బలపర్చుకోవాలని పార్టీ ప్రయత్నిస్తున్న నేటి తరుణంలో ఆర్.ఎస్ జీవితం నుండి నాయకులు, కార్యకర్తలు ఎంతో నేర్చుకోవచ్చు. ఆర్.ఎస్ జీవితం అనుభవాల గనిలాంటిది. ఈ చిన్న పుస్తకంలో అన్నీ వ్యక్తం కాలేదు. అయినా ప్రజా ఉద్యమాలకు ఆర్.ఎస్ జ్ఞాపకాలు ప్రేరణనిస్తాయి.

(2018 ఫిబ్రవరిలో ప్రచురించిన ఆర్.ఎస్ 'నా జీవిత పథం' ముందు మాట)

/ రచయిత సిపిఐ(ఎం), పొలిట్‌బ్యూరో సభ్యులు /

భీమవరం మహాసభ సందర్భంగా బి.వి. రాఘవులు, ఆర్.ఎస్

వ్యాఖ్య

మరింత పటిష్ఠంగా చైనా-ఆఫ్రికా బంధం!

మూడు రోజుల పాటు జరిగే చైనా-ఆఫ్రికా సహకార వేదిక సమావేశాలు బుధవారం నాడు బీజింగ్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వర్తమాన రాజకీయాల్లో ఈ వేదిక 8వ సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ఆఫ్రికాలోని 54కు గాను 53 దేశాల నుంచి ప్రభుత్వాల నేతలు, ప్రతినిధులు హాజరయ్యారు. తైవాన్‌ను చైనాగా గుర్తించిన ఒక చిన్న దేశం నుంచి రాలేదు. నేటి ఉత్తర, దక్షిణ అమెరికా, ఐరోపా దేశాలు ఒకనాడు చీకటి ఖండగా పిలిచిన ఆఫ్రికాను తమ ఉత్పత్తులకు మార్కెట్‌గా, తమ పరిశ్రమలు, గనులు, భూముల్లో పని చేసేందుకు అక్కడి జనాలను బానిసలుగా పట్టుకు వచ్చేందుకు అనువైన ప్రాంతంగా మాత్రమే చూసినట్లు చరిత్ర చెబుతోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 1525 నుంచి 1866 వరకు నూతన ప్రపంచంగా వర్ణితమైన ప్రాంత దేశాలకు 125 లక్షల మంది ఆఫ్రికన్లను బానిసలుగా తరలిస్తే ఆ యా దేశాలకు చేరిన వారు 107 లక్షలు మాత్రమే, పద్దెనిమిది లక్షల మంది ప్రయాణాల్లో మరణించారు. చరిత్రలో మరికొన్ని చోట్ల బానిసల గురించి ప్రస్తావన, ఉనికి ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఎత్తున తోటి మానవులను పశువుల కంటే హీనంగా చూసిన దారుణం మరొకటి లేదు. వర్తమానంలో బానిసలుగా చేసుకొనే అవకాశం లేదు గనుక పశ్చిమ దేశాలు ఇప్పటికీ ఆఫ్రికాను మార్కెట్‌గానే చూస్తు న్నాయి. అందుకే అక్కడ అభివృద్ధి లేదు. ఈ శతాబ్ది ప్రారంభంలో చైనా చొరవతో సహకార వేదిక ఉనికిలోకి వచ్చిన తరువాత తమనెక్కడ ఆఫ్రికన్లు పూర్తిగా విస్మరిస్తారో అన్న భయంతో పశ్చిమ దేశాలు కొంత మేరకు తమ మూటలు విప్పుతున్నాయి.

2000 సంవత్సరాల్లో ఉనికిలోకి వచ్చిన చైనా-ఆఫ్రికా సహకార వేదిక ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శిఖరాగ్ర సమా వేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాలను నిర్ణయించుకుంటుంది. ఇప్పుడు బీజింగ్‌లో ప్రారంభమైన ఎనిమిదవ సమావేశం కూడా అదే చేయనుంది. ఈ వేదిక సాధనంగా ప్రపంచంలోని పేద దేశాలకు చెందిన 280 కోట్ల మంది జీవితాలను నవీకరించవచ్చని సమావేశాలను ప్రారంభించిన చైనా అధినేత సీ జిన్‌పింగ్ చెప్పారు. చైనా-ఆఫ్రికా రెండూ సామ్రాజ్యవాదుల దురాక్రమణ, వలస వాదానికి వ్యతిరేకంగా పోరాడినవే అని గుర్తు చేశారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రత్యక్ష వలసలు సాధ్యం కాదని గ్రహించిన వారు మార్కెట్లను ఆక్రమించుకొనేందుకు నయా వలస విధాన సాధనాలుగా ఐరాస, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థలను ముందుకు తెచ్చారు. అవేవీ పేద, వర్ధమాన దేశాలను ఉద్ధరించేవి కాదని ఎనిమిది దశాబ్దాల అనుభవం నేర్పింది. వాటి విధానాల పర్యవసానమే లాటిన్ అమెరికా, ఇతర అనేక దేశాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో ఇరుక్కోవటం, దానికి వ్యతిరేకంగా తలెత్తిన పోరాటాలను అణచేందుకు మిలిటరీ, మితవాద నిరంకుశ శక్తులను రుద్ది ప్రజాస్వామ్యాన్ని కూడా హరించటం దాస్తే దాగేది కాదు. ఇప్పటి వరకు తాను పెట్టుబడులు పెట్టిన లేదా రుణాలు ఇచ్చిన దేశాల్లో అలాంటి శక్తులను చైనా ప్రతిష్టించిన లేదా పనిగట్టుకొని సమర్ధించిన దాఖలాలు లేవు.

తాజా సమాచారం ప్రకారం ఆఫ్రికా దిగుమతి చేసుకుంటున్న వాటిలో చైనా వాటా 16 శాతం కాగా దానికి చేస్తున్న ఎగుమతులు పాతిక శాతం ఉన్నాయి. ఎవరు లబ్ధి పొందుతున్నట్లు? అమెరికా, ఐరోపా దేశాలన్నీ చేస్తున్నదేమిటి? చైనా తయారీ వస్తువులు లేకపోతే వాటికి పూడ గడవటం లేదు కదా! అమ్మ పెట్టదు-అడుక్కు తిననివ్వదు అన్నట్లుగా దశాబ్దాల తరబడి పెట్టుబడులు లేదా సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి పశ్చిమ దేశాలు ముందుకు రాలేదు కనుకనే ఆఫ్రికా నేడు చైనా వైపు చూస్తున్నది.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

కామన్‌సెన్స్

మోడీజీ క్షమాపణలు దేశ ప్రజలకు కదా చెప్పాలి?



డా॥ దేవరాజు మహారాజు

ఆగస్టు 26న మాల్వాన్ తహసిల్ సింధు దుర్గ లోని రాజ్‌కోట్ కోటలో 35 అడుగుల ఛత్రపతి శివాజీ విగ్రహం విరిగిపడింది. ఊరికే విరగడం కాదు. ముక్కలు ముక్కలై చెల్లా చెదురైంది. వర్షానికి విగ్రహం రంగు కూడా పోయింది. అంటే, నాణ్యతా ప్రమాణాలు ఎంత గొప్పగా ఉన్నాయో తెలుస్తూనే ఉంది. ఈ విగ్రహాన్ని 9 నెలల క్రితం మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వం తయారు చేయించగా, దేశ ప్రధాని నరేంద్ర మోడీతో ప్రారంభోత్సవం చేయించారు. విగ్రహ నిర్మాణానికి ఆరు నెలల సమయం పట్టింది. ఆవిష్కరణ అయిన 9 నెలలకు ఎంచక్కా అది కూలిపోయింది. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ అవినీతి బహిర్గతమైంది.

17వ శతాబ్దపు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ గురించి ఈ దేశ ప్రజలకు తెలుసు. మహారాష్ట్ర ప్రజల మెప్పు పొందడానికి, వారి ఓట్లు రాబట్టుకోవడానికి బిజెపి ప్రభుత్వాలు శివాజీ విగ్రహం అక్కడ ఏర్పరిచాయి. కానీ, కమీషన్ల కక్కుర్తి లేకుండా, అవినీతి లేకుండా ఏర్పాటు చేయిస్తే ఈ దుస్థితి వచ్చేది కాదు కదా? మళ్ళీ, జరిగిన తప్పు సరిదిద్దుకోవడానికి ఆ తప్పు తన మీద వేసుకుని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ శిథిలమైపోయిన శివాజీ విగ్రహానికి క్షమాపణలు కోరారు. అది కూడా దేశ ప్రజలను వంచించడమే నన్నది గ్రహించుకోలేదు. పైగా, గత పదేళ్ళలో చేస్తూ వచ్చిన అవివేకపు పనులకు, అరాచకాలకు ఆయన ఈ దేశ ప్రజలకు ఎన్నెన్ని సార్లు ఎంతెంత మందికి క్షమాపణలు చెప్పాలో లెక్కలేసుకోగలరా? తన నాటకాల్ని దేశ ప్రజలు, గ్రహిస్తున్నారని తెలుసుకోకుండా నటిస్తూ ఉండడం ఒక తప్పయితే- తెలుసుకున్నా, సరిదిద్దుకోవడం మానేసి అదే పాత పద్ధతిలో తప్పులు చేస్తూ ఉండడం - మరొక తప్పు.

ఈ క్షమాపణల నాటకం దోషులైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి అనుచర గణాన్ని రక్షించడానికి! దేశ ప్రజల దృష్టి వారిపై పడకుండా దేశ ప్రధాని తాపత్రయం పడ్డట్టుగా స్పష్టంగా తెలిసింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే-తన కుమారుడు శ్రీకాంత్ షిండే స్నేహితుడైన జైదీప్ ఆప్టేకు విగ్రహం తయారు చేసే కాంట్రాక్టు ఇచ్చాడు. జైదీప్ ఆప్టేకు విగ్రహాల తయారీలో అనుభవం లేదు. అంత పెద్ద కాంట్రాక్టు అతనికి ఎలా ఇచ్చారూ? తండ్రి షిండే ముఖ్యమంత్రి. కొడుకు షిండే పార్లమెంటు మెంబరు. మరి వారసత్వ పాలన గురించి మాట్లాడే అర్హత బిజెపి నాయకులకు ఉందా? ఈ వివరాలన్నీ శివసేన (యుబీటి) యం.పి. ప్రియాంక చతుర్వేది ప్రకటిస్తూ-మహారాష్ట్ర సి.యం. డిప్యూటీ సి.యం, పి.డబ్ల్యు.డి మంత్రుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని, నిష్పాక్షికంగా విచారణ జరిపించాలనీ డియాండ్ చేశారు.

డాబుగా వచ్చి ఆవిష్కరణలు చేయడం కాదు, చారిత్రక పురుషుల నుండి నేర్చుకోవాల్సిన అంశాలు నేర్చుకోవాలి కదా! చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం-నైపుణ్యం. పూర్తి చేయడం- సామర్థ్యం. ఇందులో ఏ ఒక్కటీ లేని నేటి దేశ నాయకులు చేసే పనులు ఇలాగే ఉంటాయి. "నువ్వు చూపించే దాని కన్నా, నీ దగ్గర ఎక్కువగా ఉండాలి. నీకు తెలిసిన దానికన్నా నువ్వు తక్కువగా మాట్లాడాలి" అంటాడు ఇంగ్లీషు మహాకవి విలియం షేక్స్పియర్.



> తన రాజ భవనం ముందే ముస్లింల పార్థనా స్థలం కట్టించిన శివాజీలో పర మత సహనం ఏ స్థాయిలో ఉండేదో ఊహించుకోవాల్సిందే! నేటి ఆర్ఎస్ఎస్-బిజెపి ప్రభుత్వం ఇతర మతాల వారిని రెండో శ్రేణి పౌరులుగా భావించి, వారి ఇళ్ళ మీదికి బుల్డోజర్లు పంపుతున్న ఘటనలు మనం చూస్తున్నాం. వీరికి సుప్రీం కోర్టు ఉత్తర్వులన్నా లెక్క లేదు. దేశ ప్రజల సంపద కొల్లగొట్టి, కార్పోరేట్లకు పంచుతూ వారికి సేవ చేసే ఇలాంటి నాయకుల్ని భరిస్తూ ఉండడం ఇంకా అవసరమా?

ఈ దేశ ప్రధాని విదేశాలలో తిరిగేప్పుడు-తను యుద్ధ భూమి నుండి రాలేదని బుద్ధ భూమి నుంచి వచ్చానని-బీరాలు పలికే నరేంద్ర మోడీకి బుద్ధుడి పేరెత్తే అర్హత ఉందా? మణిపూర్ మారణకాండ తన హయాంలోనే జరిగిందన్న విషయం గుర్తు చేసుకోరా? అంతేకాదు, శతాబ్దాల క్రితం శివాజీ చేపట్టిన సంస్కరణ లేమిటీ? తను ప్రచారం చేసిన కుసంస్కారాలేమిటీ? కొంచెమైనా ఆలోచించుకోరా? ముక్కలైన శివాజీ విగ్రహానికి క్షమాపణలు చెప్పడం కాదు. ఆయన జీవించిన కాలంలో ఆయన పరిపాలన ఎలా ఉంది? తన పరిపాలన ఎలా ఉందీ-అనేది ఆత్మ విమర్శ చేసుకోవాలి కదా? ఏదీ మరి? "చక్కటి వ్యవసాయ విధానం ద్వారా రైతుల హృదయాలను గెలుచుకున్న ఛత్రపతి శివాజీ-అని మహాత్మా జ్యోతిరావు పూలే శివాజీని ప్రశంసించారు. మోడీ ఏం చేశారు? నల్లచట్టాలు తెచ్చి రైతుల ఉసురుపోసుకున్నారు. వాళ్ళు ఏళ్ళ కేళ్ళు ఢిల్లీ సరిహద్దుల్లో సమ్మె చేస్తుంటే, అస్తమానం విదేశాల్లో పర్యటించే భారత ప్రధానికి ఢిల్లీ సరిహద్దుకు వెళ్ళే తీరిక లేకుండా పోయింది. వాళ్ళడిగిన లీగలైజ్‌డ్ ఎం.ఎస్.పి ఇవ్వలేదు.

శివాజీ తన సైన్యంలో 30 శాతం మంది ముస్లింలను చేర్చుకున్నాడు. ఉదాహరణకు ముఖ్య సేనాధిపతి దౌలత్ ఖాన్, ఆయుధాగార అధిపతి ఇబ్రహీంఖాన్. విదేశీ వ్యవహారాల బాధ్యుడు ముల్లా హైదర్, వీరేగాక తన అంగరక్షకులుగా మాదానీ మెహరత్-మెహర్ సిద్దీలాల్ లను నియమించు కున్నాడు. మోడీ ఏం చేశారు. తన ప్రతి ప్రసంగంలో, ముస్లింలపై ద్వేషం వెళ్ళగక్కారు. 'వస్త్రధారణతోనే వారిని గుర్తు పట్టొచ్చు' నని ద్వేషాన్ని వెదజల్లారు. శివాజీ తన సామ్రాజ్యంలోని కోటలకు దళితులకు అధిపతులుగా చేస్తే, మోడి పాలనలో దళితులు నరక యాతనను అనుభవిస్తున్నారు. ఓడిపోయిన రాజ్యం లోని స్త్రీలను ఎత్తుకొచ్చి ఉంపుడుగత్తెలుగా చేసుకునే దుర్మార్గమైన సంప్రదాయాన్ని రద్దు చేసిన స్త్రీల పక్షపాతి ఛత్రపతి. ఇక మహిళల విషయంలో మోడీ నిర్ణయాలు ఎంత అధ్వాన్నంగా ఉంటూ వచ్చాయో మనం చూస్తూనే ఉన్నాం. కట్టుకున్న భార్యకే న్యాయం చేయలేదు. మహిళల్ని మణిపూర్‌లో నగ్నంగా ఊరేగించినా, అది తన దేశంలో జరగలేదన్నట్టు - ఉలుకూ పలుకూ లేదు. మణిపూర్ సందర్శించక పోవడం ఆయన ఎంత పిరికివాడోనన్నది తెలియజేస్తుంది. లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్లు సమ్మె చేస్తే పట్టించుకోలేదు మోడీ. అందుకు కారకుడైన బిజెపి నేత బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను చట్టానికి అప్పగించలేని దుర్బలుడు. పైగా మహిళా రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌ను 'ఛాంపియన్లకే ఛాంపియన్' అని మాటలతో సరిపుచ్చడం మోసకారితనానికి పరాకాష్ట.

తన రాజ భవనం ముందే ముస్లింల పార్థనా స్థలం కట్టించిన శివాజీలో పర మత సహనం ఏ స్థాయిలో ఉండేదో ఊహించుకోవాల్సిందే! నేటి ఆర్ఎస్ఎస్ - బిజెపి ప్రభుత్వం ఇతర మతాల వారిని రెండో శ్రేణి పౌరులుగా భావించి, వారి ఇళ్ళ మీదికి బుల్డోజర్లు పంపుతున్న ఘటనలు మనం చూస్తున్నాం. వీరికి సుప్రీం కోర్టు ఉత్తర్వులన్నా లెక్క లేదు. దేశ ప్రజల సంపద కొల్లగొట్టి, కార్పోరేట్లకు పంచుతూ వారికి సేవ చేసే ఇలాంటి నాయకుల్ని భరిస్తూ ఉండడం ఇంకా అవసరమా?

/వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త-మెల్బోర్న్ నుంచి/

ఆదిమూలంపై చర్యలు తీసుకోవాలి : ఐద్వా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రభావతి, రమాదేవి కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై ఆదిమూలం అత్యాచారం చేశారని ఓ మహిళ మీడియా ముందు తెలిపిందని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

జగన్‌కు భద్రతపై విచారణ

- హైకోర్టుకు ఎస్‌ఆర్‌సి నివేదిక

ప్రజాశక్తి-అమరావతి

మాజీ సిఎం, ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాణహాని ఉందని స్టేట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ (ఎస్‌ఆర్‌సి) అంగీకరించింది. అందుకే జెడ్ ప్లస్ భద్రతను కొనసాగించాలని కమిటీ సిఫార్సు చేసినట్లు చెప్పింది. 2014లో కిరణ్ కుమార్ రెడ్డి సిఎం పదవి నుంచి తప్పుకున్నా ఆయనకు వై కేటగిరీ భద్రత ఉందని హైకోర్టు వివరించింది. ఎమ్మెల్యేగా జగన్ 1ప్లస్1 భద్రతకే అర్హుడని ఎస్‌ఆర్‌సి తేల్చింది. జగన్ ఎన్నికల్లో ఓడిపోయాడేగాని ఇంకా బలికి ఉన్నారని అసెంబ్లీ స్పీకరు అయ్యన్నపాత్రుడు, మరో అధికార పార్టీ నాయకుడికి మధ్య సంభాషణ వాస్తవమేనని అంగీకరించింది. అయ్యన్న స్పీకరు కాకముందు జరిగిందని చెప్పింది. ఆ వీడియోను పరిగణనలోకి తీసుకోరాదని కోరింది. తన భద్రతను తగ్గించేశారంటూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందున్న తన భద్రతను కొనసాగించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరారు. ఈ పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రాష్ట్రస్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీ (ఎస్‌ఆర్‌సి)ని హైకోర్టు గతంలో ఆదేశించింది. ప్రస్తుతం ఎస్‌ఆర్‌సి తరఫున ఇంటెలిజెన్స్ డిఐజి కౌంటర్ దాఖలు చేశారు. దీనిపై విచారణను ఈ నెల 13కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ బొప్పూడి వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి గురువారం ప్రకటించారు.

బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ పిల్లలకు రిజర్వేషన్లు

ఎక్స్ సర్వీసెస్‌మెన్ కోటా తరహాలోనే సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, సిపిపి పిల్లలకూ రిజర్వేషన్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఎక్స్ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సుకు చెందిన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్‌ఎఫ్) బలగాల పిల్లలకు కూడా చిల్డ్రన్ ఆఫ్ ఆర్మ్‌డ్ పర్సనల్ (సిఎపి) కోటా కింద 2024-25 విద్యా సంవత్సరానికి కల్పిస్తామని హైకోర్టుకు చెప్పింది. దీనిపై సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నామంది. త్వరలో జిఓ వెలువరిస్తామని వెల్లడించింది. ఇందుకు అనుగుణంగా హైకోర్టు, సిఎపి కోటా కింద సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్ బలగాల పిల్లలైన పిటిషనర్లను ఎంబిబిఎస్ కోర్సుల ప్రవేశాల రిజర్వేషన్ నిమిత్తం పరిగణనలోకి తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. మెడికల్ అడ్మిషన్లలో బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ బలగాల పిల్లలను పరిగణనలోకి తీసుకుపోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై తీరు వెలువరించింది.

ఆర్‌ఎస్ మృతిపట్ల పలువురు సంతాపం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఐటియు సీనియర్ నాయకులు రుద్రరాజు సత్యనారాయణ రాజు మృతిపట్ల సిఐటియు రాష్ట్ర కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎవి.నాగేశ్వరరావు, సిహెచ్.నరసింగ రావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు సంతాపం ప్రకటిం చారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏ.మాల్యాద్రి, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

విద్యుత్ పునరుద్ధరణ చర్యలు ముమ్మరం

- 1,800 మంది సిబ్బందితో పనులు
- ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సేవలు పునరుద్ధరణకు విద్యుత్ సంస్థలు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాయని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ వెల్లడించారు. ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ సర్వీసులను సాధారణ స్థితికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. విజయవాడలోని సితార సెంటర్‌లో జరుగుతున్న విద్యుత్ పునరుద్ధరణ పనులను గురువారం ఆయన పర్యవేక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న లైన్లను పునరుద్ధరించేందుకు 1,800 మంది సిబ్బందితో పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్‌పిడిసిఎల్ నుంచి సిబ్బందిని తీసుకొచ్చినట్లు వివరించారు. జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి చేకూరి కీర్తి, డిస్కంల సిఎమ్‌డిలు పట్టంశెట్టి రవి సుభాష్, ఐ పృథ్వీతేజ్, కె సంతోషరావు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. విజయవాడలో దాదాపు 1.5 లక్షల విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు నిలిచిపోయాయని తెలిపారు. వీటిల్లో 70 వేల నుంచి 90 వేల వరకు పునరుద్ధరించామని, వరద నీరు తగ్గగానే మిగిలిన వాటిని కూడా పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని వివరించారు. 15 సబ్‌స్టేషన్లు దెబ్బతినగా, వీటిల్లో 12 పునరుద్ధరించామని పేర్కొన్నారు. ఎన్‌టిటిపిఎస్‌లో బొగ్గు ప్లాంట్‌లో వరద నీరు చేరడంతో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వీటిల్లో 4, 5, 6 యూనిట్లు పునరుద్ధరించబడ్డాయని అన్నారు. ఈ యూనిట్లను గ్రిడ్‌కు కూడా కలిపినట్లు వెల్లడించారు. మిగిలిన యూనిట్ల పునరుద్ధరణ కోసం ముగ్గురు చీఫ్ ఇంజినీర్ల ఆధ్వర్యాన ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. విద్యుత్ శాఖకు ఎంత నష్టం జరిగిందనేది పునరుద్ధరణ పనులు పూర్తయిన తర్వాతనే అంచనా వేయగలమని తెలిపారు.

14 కార్మిక చట్టాలను ఒకే కార్మిక చట్టంగా చేశాం

- వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

14 కార్మిక చట్టాలను ఒకే కార్మిక చట్టంగా చేశామని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. గురువారం ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పియూష్ గోయల్ ఆధ్వర్యాన నిర్వహించిన 'ఉద్యోగ్ సమాగం'లో టిజి భరత్ పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వాణిజ్య సరళీకరణ విధానాల (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టిజి భరత్ మంత్రి మాట్లాడుతూ.. దేశంలో మొదటిసారి రాష్ట్రంలో 2015లో వ్యాపార రంగానికి సంబంధించి ఏక గవాక్ష విధానం (సింగిల్ విండో పోర్టల్, క్లియరెన్స్ మెకానిజం) ప్రారంభించామని అన్నారు. 14 వివిధ కార్మిక చట్టాలను ఒకే సరళ కార్మిక చట్టంగా చేయగలిగామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాను ఆయన నివాసంలో టిజి భరత్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాజకీయ, భౌగోళిక ప్రాధాన్యం గల కర్నూలు నగరంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు గల క్రీడా ప్రాంగణాన్ని నిర్మించాలని కేంద్ర మంత్రిని కోరారు.

కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవియాను కలిసిన భరత్

సిఎం అయితే ఏమైనా చేయొచ్చా?

- ఉత్తరాఖండ్ సిఎంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. సీనియర్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ రాజాజీ టైగర్ రిజర్వ్ డైరెక్టరుగా ఓ అధికారిని నియమించడాన్ని తప్పుపట్టింది. 'ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయం తీసుకోకూడదు. మనం ఫ్యూడల్ యుగంలో లేము. అప్పుడు రాజు ఏం చెబితే విధిగా అదే చేయాల్సి వచ్చేది' అని జస్టిస్ బిఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఆయన ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఏదైనా చేయవచ్చా అని ప్రశ్నించారు. గత నెలలో హరిద్వార్ సమీపంలోని రాజాజీ టైగర్ రిజర్వ్ డైరెక్టరుగా ఐఎఫ్‌ఎస్ అధికారి రాహుల్‌ను నియమించేందుకు సిఎం అనుమతించారు. దీనిపై నమోదైన కేసును సుప్రీంకోర్టు విచారిస్తోంది. రాహుల్‌ను నియమించేందుకు వీలుగా ప్రతిపాదిత ఐఎఫ్‌ఎస్ అధికారుల బదిలీల జాబితాను ఉత్తరాఖండ్ అటవీ శాఖ మంత్రి సుబోధ్ ఉనియల్ సవరించారు. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలన జరపాల్సిందిగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి (అడవులు), ప్రధాన కార్యదర్శి ఫైల్ నోట్స్ పంపారు. రాహుల్‌పై ఇప్పటికే క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కొనసాగుతున్నాయని, టైగర్ రిజర్వ్‌లో జరుగుతున్న పోఖ్రో టైగర్ సఫారీ అక్రమ నిర్మాణ పనులపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోందని వివరించారు.

జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
(A Govt. of India Enterprise)
పట్సన్ భవన్, 3వ & 4వ అంతస్తు, CF బ్లాక్, యాక్షన్ ఏరియా-I,
కోల్‌కత్తా, పశ్చిమ బెంగాల్ - 700156
ఫోన్: 033-2252-1100, ఫ్యాక్స్: 033-2252-1771
CIN - U17232WB1971GOI027958

ఫ్రెష్ రిక్రూట్‌మెంట్ మరియు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ (SRD)-1వ ప్రయత్నం
నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టుల కొరకు (రెగ్యులర్)
క్రింది పోస్టులకు దరఖాస్తు చేసుకోండి
అకౌంటెంట్: 23 పోస్టులు [SC-4, ST-2, OBC (NCL)-5, EWS-2, UR-10]
జూనియర్ అసిస్టెంట్: 25 పోస్టులు [SC-4, ST-2, OBC (NCL)-6, EWS-2, UR-11]
జూనియర్ ఇన్‌స్పెక్టర్: 42 పోస్టులు [SC-7, ST-4, OBC (NCL)-10, EWS-4, UR-17]
వివరణాత్మక నోటిఫికేషన్ కొరకు, దయచేసి www.jutecorp.in ని సందర్శించండి
దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ: - 30-సెప్టెంబర్-2024
పోర్టల్ 10-సెప్టెంబర్-24న ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది
CBC 41122/12/0014/2425

IKF Finance Limited
Regd. Off.: 40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA - 520 010
Phone: 866+2474644, 2474633 **Fax**: 0866+2485755
Email: ikffinance@gmail.com **Website**: ikffinance.com

NOTICE

NOTICE is hereby given that the 33rd Annual General Meeting of **IKF Finance Limited** will be held on Monday, the 30th day of September 2024, at the Registered Office of the Company situated at #40-1-144, 3rd Floor, Corporate Center, M.G. Road, Vijayawada – 520 010, Andhra Pradesh at 11.00 A.M

Notice of the meeting setting out the ordinary & special business to be transacted thereat has been sent to the members to their registered address by post and electronically to those members who have registered their e-mail addresses. Members are hereby informed that the notice of the meeting and the aforesaid documents are available on the Company's website (www.ikffinance.com) and copies of the said documents are also available for Inspection at the Registered Office of the Company on all working days during business hours up to the date of the Annual General Meeting.

Pursuant to the provisions of Section 108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014 and SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 your Company is pleased to provide remote e-voting facility to its Members to exercise their right to vote on the Resolutions proposed to be transacted at the Annual General Meeting. Shri S. Srikanth, Company Secretary in Practice of M/s. BSS Associates, Hyderabad, has been appointed as Scrutinizer for conducting the e-voting process in a fair and transparent manner. The e-voting period commences on 9:00 AM on Friday, the 27th September, 2024 and ends on Sunday, the 29th September, 2024 by 5:00 PM. The e-voting module shall be disabled by CDSL, for voting thereafter. Once the vote on a resolution is cast by the Member, the Member shall not be allowed to change it subsequently. The voting rights of Members shall be as per the number of equity shares held by the members as on the cutoff date which is on Monday 23rd September, 2024.

The Notice of the AGM and Annual Report is available on the website of the Company.

In case of queries / grievances with regard to e-voting, you may refer the Frequently Ask Questions ("FAQ) and e-voting manual available at www.evoting@cdslindia.com or write an email to CDSL on helpdesk evoting@cdslindia.com or contact at helpdesk: 1800-200-55-33.

For and on Behalf of the Board
IKF Finance Limited
Sd/-
(Ch Sreenivasa Rao)
Company Secretary
M.No. A14723

Place : Vijayawada
Date : 06.09.2024

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత / డైరెక్టర్స్ / ప్రమోటర్స్ : 1) మెస్సర్స్ అబ్బూరి ఇన్‌ఫ్రాటెక్, డి.నెం. 9/169, నర్సరావుపేట మెయిన్ రోడ్, కామతినేనివారిపాలెం గ్రామం, నర్సరావుపేట జిల్లా - 522611. **ప్రొప్రయిటర్ : శ్రీ అబ్బూరి హనుమయ్య,** తండ్రి : చిన్న వెంకట సుబ్బయ్య, డి.నెం. 1-33, గోవిందపురం గ్రామం, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట జిల్లా - 522611. **హామీదారులు : 1) శ్రీ అబ్బూరి శివప్రసాద్,** తండ్రి : అబ్బూరి హనుమయ్య, డి.నెం. 1-33, గోవిందపురం గ్రామం, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట జిల్లా - 522611. **2) అబ్బూరి సురేష్‌బాబు,** తండ్రి : అబ్బూరి హనుమయ్య, డి.నెం. 13-16-346/35, ఫ్లాట్ నెం. 301, సీతా అనీషా రెసిడెన్సీ, లక్ష్మి నగర్ రింగ్ రోడ్, మెహిదీపట్నం, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ - 500028.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ అబ్బూరి ఇన్‌ఫ్రాటెక్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 27-05-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 14-02-2022** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 27-05-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

ఆస్తి నెం. 1 : శ్రీ అబ్బూరి సురేష్ బాబు మరియు అబ్బూరి శివప్రసాద్ గార్ల పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, కావూరు గ్రామం & పంచాయితీ, డి.నెం. 117/ఎఎ వద్ద ఎకరా 1.09 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** నాగభైరు శివకుమారి గారి భూమి, **దక్షిణం :** నర్సరావుపేట రోడ్డు, **పడమర :** తాళ్ళూరి వెంకటస్వామి గారి భూమి, **ఉత్తరం :** నాయుడు రోశయ్య గారి భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 7624/2010, తేది : 13-09-2010)

ఆస్తి నెం. 2 : పార్ట్-1 : శ్రీ అబ్బూరి హనుమయ్య గారి పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, గోవిందపురం శివారు, గంగన్నపాలెం పంచాయితీ, గోవిందపురం గ్రామ డి.నెం. 663/ఎ-సి వద్ద ఎకరా 0.50 సెంట్ల విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి. **హద్దులు : తూర్పు :** కోమటినేని విశ్వనాధం గారి భూమి, **దక్షిణం :** శ్రీరామమ్మ, **పడమర :** చల్లగుండ్ల సాంబయ్య గారి భూమి మరియు ఈ ఆస్తి హోల్డర్స్‌కి చెందిన భూమి, **ఉత్తరం :** సామినేని వెంకటేశ్వర్లు గారి భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 15424/2008, తేది : 21-11-2008, రెక్టిఫికేషన్ డీడ్ నెం. 10280/2011, తేది : 17-06-2011)

పార్ట్ -2 : శ్రీ అబ్బూరి హనుమయ్య గారి పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, కోమటినేనివారిపాలెం ((గ్రామం), గోవిందపురం శివారు డి.నెం. 663/ఎ-బి వద్ద ఎకరా 1.03 సెంట్ల విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి. **హద్దులు : తూర్పు :** మక్కెన పూర్ణచంద్రరావు మరియు మద్దుకూరి శ్రీరాములు గార్లకు చెందిన భూమి, **పడమర :** మందర సుబ్బయ్య గారి భూమి మరియు ఆర్ & బి రోడ్డు కొంత వరకు, **ఉత్తరం :** చల్లగుండ్ల వెంకటేశ్వర్లు గారి భూమి, **దక్షిణం :** షేక్ ఆలి సాహెబ్ గారి భూమి, (రెక్టిఫికేషన్ డీడ్ నెం. 776/2016, తేది : 20-01-2011)

ఆస్తి నెం. 3 : శ్రీ అబ్బూరి హనుమయ్య గారి పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, గంగన్నపాలెం గ్రామ పంచాయితీ, గోవిందపురం శివారు గ్రామ డి.నెం. 663/ఎఎ వద్ద ఎకరా 0.96 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** అప్లికెంట్‌కి చెందిన భూమి (అబ్బూరి హనుమయ్య), **పడమర :** ఇంటూరు నాగేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం :** నారయ్యా గారి భూమి, **దక్షిణం :** నర్సరావుపేట నుండి చిలకలూరిపేటకి వెళ్ళే రోడ్డు, (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4519/2016, తేది : 31-03-2016)

గమనిక : పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి ది. 19-06-2024 నాటి ముందస్తు ప్రీసేల్ నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించగలరు.

తేది : 31-08-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ రామన్న ఎంటర్‌ప్రైజెస్, ప్రొ: నల్లపనేని శేషగిరిరావు, డి.నెం. 6-64, గొర్లవారిపాలెం, గుంటూరు - 522018. 2) నల్లపనేని శేషగిరిరావు (ప్రొప్రయిటర్) తండ్రి : అమ్మయ్య, బోర్లాయి బజారు, గొర్లవారిపాలెం, పొన్నెకల్లు, గుంటూరు - 522018. **హామీదారులు : 1) నల్లపనేని సాంబశివరావు,** తండ్రి : శేషగిరిరావు, హెచ్.నెం. 6-10, సాయిబాబా గుడి దగ్గర, గొర్లవారిపాలెం, గుంటూరు - 522018. **2) నల్లపనేని శేషగిరిరావు,** తండ్రి : అమ్మయ్య, బోర్లాయి బజారు, గొర్లవారిపాలెం, పొన్నెకల్లు, గుంటూరు. **3) నల్లపనేని సాంబశివరావు,** తండ్రి : శేషగిరిరావు, హెచ్.నెం. 6-10, గొర్లవారిపాలెం, గుంటూరు - 522018. **4) వసరాల మహేశ్వరావు,** తండ్రి : మార్కండేయులు, [illegible], 1-56-1, [illegible], కొత్తపాలెం, పొన్నెకల్లు, గుంటూరు - 522018. **5) నల్లపనేని అంకమ్మ,** భర్త : సాంబశివరావు, హెచ్.నెం. 6-10, సాయిబాబా గుడి దగ్గర, గొర్లవారిపాలెం, గుంటూరు - 522018. **6) నల్లపనేని వెంకాయమ్మ,** తండ్రి : [illegible], హెచ్.నెం. 6-44, సాయిబాబా గుడి దగ్గర, గొర్లవారిపాలెం, గుంటూరు - 522018.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ రామన్న ఎంటర్‌ప్రైజెస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-05-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 22-10-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-05-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి : ఆస్తి నెం. 1 : గుంటూరు, పెదపలకలూరు శివారు, గొర్లవారిపాలెం (గ్రామం & పంచాయితీ), పెదపలకలూరు (గ్రామం), డి.నెం. 138/3బి, 136.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి & బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** జాయింట్ దారి & విక్రేతల ఆస్తి, **ఉత్తరం :** ఎస్. శేషగిరిరావు గారి ఆస్తి, కో ఆర్డినేట్ : 16.359190, 80.402203

ఆస్తి నెం. 2 : గుంటూరు, పెదపలకలూరు శివారు, గొర్లవారిపాలెం (గ్రామం & పంచాయితీ), పెదపలకలూరు (గ్రామం) డి.నెం. 138/2 వద్ద 1500 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** నల్లపనేని పేరి గరటయ్య & ఇతరుల స్థలము, **దక్షిణం :** నల్లపనేని శేషగిరిరావు గారి స్థలము, **పడమర తూర్పు :** [illegible], **ఉత్తరం :** [illegible], కో ఆర్డినేట్ : 16.356907, 80.403508

ఆస్తి నెం. 3 : గుంటూరు, గొర్లవారిపాలెం, పెదపలకలూరు శివారు, సాయిబాబా గుడి & శివాలయం గుడి & గొర్లవారిపాలెం పోస్టాఫీసు దగ్గర, డి.నెం. 6-4/1, ప్లాట్ నెం. 4, [illegible] 9, పెదపలకలూరు (గ్రామం) డి.నెం. 144 వద్ద 91.25 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్. [illegible], కో ఆర్డినేట్ : 16.359380, 80.402301

ఆస్తి నెం. 4 : గుంటూరు జిల్లా, గుంటూరు మండలం, గొర్లవారిపాలెం, సాయిబాబా గుడి దగ్గర, గుంటూరు నుండి పెదపలకలూరు వెళ్ళు రోడ్డు దగ్గర, పెదపలకలూరు (గ్రామం) డి.నెం. 135/2-2 వద్ద ప్లాట్ నెం. 78 చెందిన 991.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము. [illegible], కో ఆర్డినేట్ : 16.354810, 80.401556

ఆస్తి నెం. 5 : గుంటూరు, గొర్లవారిపాలెం, పెదపలకలూరు శివారు, గొర్లవారిపాలెం బోడ్డురాయి దగ్గర & సాయిబాబా గుడి దగ్గర మరియు శివాలయం గుడి దగ్గర, గొర్లవారిపాలెం (గ్రామం & పంచాయితీ), పెదపలకలూరు (గ్రామం) డి.నెం. 144, 355.55 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్‌సిసి బిల్డింగ్. [illegible], కో ఆర్డినేట్ : 16.359692, 80.401860

తేది : 31-08-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ కాకతీయ పేపర్స్ ప్రై.లి., డోర్.నెం. 8-126/1, గీతా మందిరం దగ్గర, రౌతుపేట, నందిగామ, కృష్ణా జిల్లా - 521185. **2) మెస్సర్స్ శ్రీ కాకతీయ పేపర్స్ ప్రై.లి.,** సర్వే నెం. 6/1ఎ, గొల్లపూడి (గ్రామం), జగ్గయ్యపేట మండలం, కృష్ణా జిల్లా. **హామీదారులు : 1) శ్రీ సూర్యదేవర ధర ప్రసాద్** (మేనేజింగ్ డైరెక్టర్), తండ్రి : వెంకట కృష్ణారావు, ఫ్లాట్ నెం. 502, వెంకటేశ్వర క్లాసిక్, సి.యం. రోడ్డు, రౌతుపేట, నందిగామ మండలం, కృష్ణా జిల్లా - 521185. **2) శ్రీ గుంటుపల్లి శ్రీనివాస్** (డైరెక్టర్), ఫ్లాట్ నెం. 201, వెంకటేశ్వర ప్లాజా, 4వ క్రాస్, సి.యం. రోడ్డు, నందిగామ, కృష్ణా జిల్లా - 521185. **3) శ్రీమతి గుంటుపల్లి శారదాంబ,** ఫ్లాట్ నెం. 201, వెంకటేశ్వర ప్లాజా, 4వ క్రాస్, సి.యం. రోడ్డు, నందిగామ, కృష్ణా జిల్లా - 521185. **4) శ్రీ గుంటుపల్లి వెంకటేశ్వర్లు,** ఫ్లాట్ నెం. 201, వెంకటేశ్వర ప్లాజా, 4వ క్రాస్, సి.యం. రోడ్డు, నందిగామ, కృష్ణా జిల్లా - 521185. **5) శ్రీమతి సూర్యదేవర అరుణ ప్రభావతి,** [illegible], ఫ్లాట్ నెం. 502, వెంకటేశ్వర క్లాసిక్, సి.యం. రోడ్డు, రౌతుపేట, నందిగామ మండలం, కృష్ణా జిల్లా - 521185.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ శ్రీ కాకతీయ పేపర్స్ ప్రై.లి. కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 01-03-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి : ఐటమ్ నెం. 1 : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్ డిస్ట్రిక్ట్, జగ్గయ్యపేట మండలం, గొల్లపూడి (గ్రామం), డోర్ నెం. 1-3, ఆర్.ఎస్.నెం. 6/1ఎ వద్ద ఎకరా 5.00 సెంట్ల విస్తీర్ణంలోని [illegible]. [illegible]

ఐటమ్ నెం. 2 : మెస్సర్స్ శ్రీ కాకతీయ పేపర్స్ ప్రై.లి., మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సూర్యదేవర [illegible] గారి పేరిట [illegible], జగ్గయ్యపేట మండలం, గొల్లపూడి (గ్రామం), డోర్ నెం. 1-3, ఆర్.ఎస్.నెం. 6/1ఎ వద్ద ఎకరా 2.60 సెంట్ల లేదా 12584 చ॥గ॥ల విస్తీర్ణంలోని [illegible]. **హద్దులు : తూర్పు :** [illegible], **దక్షిణం :** [illegible], **పడమర :** [illegible], **ఉత్తరం :** [illegible].

గమనిక : పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి ది. 12-07-2024 నాటి ముందస్తు ప్రీసేల్ నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించగలరు.

తేది : 31-08-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఆస్తి నెం. 2: శ్రీ మద్రి దుర్గ గారి పేరిట గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ లిమిట్స్, గుంటూరు, కాకాని రోడ్డు, ఇస్రాయిల్‌పేట, 2వ లైను, డి.నెం. 15-4-158, ప్లాట్ నెం. 212-పార్ట్, డి.నెం. 456/ఎ వద్ద మొత్తం 47 చ॥గ॥లు విస్తీర్ణంలోని గుంటూరు వద్ద తనఖాపెట్టిన ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్‌కి చెందిన గ్రౌండ్ ఫ్లోర్. **హద్దులు: తూర్పు :** 20 అడుగుల రోడ్డు; **పడమర :** ప్లాట్ నెం. 204; **ఉత్తరం :** గౌసియా బేగం గారికి చెందిన ప్లాట్ నెం. 211; **దక్షిణం :** ప్లాట్ నెం. 212 పార్ట్. సేల్ డీడ్ నెం. 3454/2015 తేది : 04.04.2015, ఎస్ఆర్ఓ గుంటూరు, కోఆర్డినేట్స్ : 16.300048,80.459614.

తేది : 30-08-2024 **అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ. ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్, ప్రొ .శ్రీ గాలి మురళీ, ఆర్.ఎస్ నెం. 227, బిఆర్‌టిఎస్ రోడ్డు, పడవలరేవు, విజయవాడ-520003. **2) మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్,** ప్రొ .శ్రీ గాలి మురళీ, హూండై షోరూం ప్రక్కన, ఏలూరు రోడ్డు, ఏన్‌కేపాడు, విజయవాడ-521104. **3) మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్,** ప్రొ .శ్రీ గాలి మురళీ, ఉషోదయ సూపర్ మార్కెట్ ప్రక్కన, ఏలూరు రోడ్డు, ఏన్‌కేపాడు, విజయవాడ-521104. **4) శ్రీ గాలి మురళీ,** ప్రో . మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్, తండ్రి: జి. వెంకటేశ్వర రావు, ఫ్లాట్ నెం. 403, బాలాజీ టవర్స్, బిఎమ్‌పిఎస్ రోడ్డు, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా-521108. **5) శ్రీమతి గాలి దీప,** భర్త: శ్రీ గాలి మురళీ, తండ్రి: జి. వెంకటేశ్వర రావు, ఫ్లాట్ నెం. 403, బాలాజీ టవర్స్, బిఎమ్‌పిఎస్ రోడ్డు, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా-521108.

విషయం : శ్రీమతి గాలి దీప కు చెందిన ఆస్తి, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 14-08-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 10-11-2023 న** అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేది నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమెదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ద్వారా ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 14-08-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేది వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తులు వివరాలు క్రింద వివరించబడ్డాయి:
ఆస్తి : విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, జ్యురిస్‌డిక్షన్ ఆఫ్ సబ్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ లిమిట్స్, ప్రసాదంపాడు గ్రామం, దగ్గర డి.నెం. 6-192, ఆర్.ఎస్.నెం. 74/6 మరియు 74/7.
షెడ్యూల్ ఎ: స్థలము హద్దులు: తూర్పు : బొండాడ కృష్ణామూర్తి గారికి చెందిన ఆస్తి; **దక్షిణం :** వసంత ఈశ్వరమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి; 6 అడుగుల వైడ్ పాసేజ్; **పడమర :** పంచాయితీ బజార్; **ఉత్తరం :** వెల్లంపల్లి వెంకటేశ్వర రావు ద్వారా ఆస్తిని ఇతరులకు విక్రయించారు. పైన ఇచ్చిన 4 హద్దులు ప్రకారం మొత్తం 895 చ॥గ॥ల లేదా 748.33 చ॥మీ॥లు స్థలము నందు అవిభక్త వాటా 49.5 చ॥గ॥లు లేదా 41.38 చ॥మీ॥లు వద్ద జాయింట్ స్థలము.
షెడ్యూల్ బి: ఫ్లాట్ హద్దులు: షెడ్యూల్ ఎ మొత్తం స్థలములో ఒక బహూళ అంతస్తుల బిల్డింగ్ పేరు మరియు మోడల్‌తో నిర్మించిన బాలాజీ టవర్స్ నందు వద్ద మూడవ ఫ్లోర్‌కి చెందిన ఫ్లాట్ నెం. 403 హద్దులు. **తూర్పు :** శూన్యాకాశము; **దక్షిణం :** శూన్యాకాశము; **పడమర : కామన్ కారిడార్; ఉత్తరం :** శూన్యాకాశము; పైన ఇచ్చిన 4 హద్దులు ప్రకారం ప్లింత్ ఏరియా పై భాగం 1025 చ॥అ॥లు , కామన్ ఏరియా 224 చ॥అ॥లు. పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు విస్తీర్ణంలోని మొత్తం ఈసమెంట్ హక్కులు మరియు జాయింట్ హక్కులతో కూడిన అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న కామన్ ఏరియా మరియు కామన్ ఫెసిలిటిస్.సేల్ డాడ్ డాక్యుమెంట్ నెం.2623/2014 తేది.14-05-2024, ఫ్లాట్ కోఆర్డినేట్స్:- 16°31'02.0"డబ్ల్యూ,80°41'26.6"ఈ.

తేది : 23-08-2024 **అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కేజ్రీవాల్ బెయిల్‌పై తీర్పు రిజర్వు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి సిబిఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం గురువారం సుదీర్ఘంగా విచారణ జరిపింది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఇటీవల కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే సమాజానికి ప్రమాదకరమేమీ కాదని సుప్రీంకోర్టు పేర్కొందని, బెయిల్‌పై విడుదల చేయాలని రెండుసార్లు సుప్రీంకోర్టు, ఒకసారి ట్రయల్ కోర్టు ఆదేశించాయని ధర్మాసనానికి తెలిపారు. ఒకసారి ఎన్నికల ప్రచారం కోసం సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌ను బెయిల్‌పై విడుదల చేసిందని, మరోసారి ఇడి కేసులో బెయిల్ లభించిందని చెప్పారు. కేజ్రీవాల్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని, సమాజానికి ప్రమాదం లేదని వాదించారు. రెండేళ్లుగా సిబిఐ ఆయనను అరెస్టు చేయలేదని, అయితే, జూన్ 26న మాత్రమే అరెస్టు చేసిందని అన్నారు.

సిబిఐ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్ వి రాజు వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. బెయిల్ కోసం మొదట ట్రయల్ కోర్టుకు వెళ్లాలని, నేరుగా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడంపై అభ్యంతరం తెలిపారు. సిఎం ప్రత్యేకమైన వ్యక్తి అని, అందుకు భిన్నమైన పద్ధతిని అవలంభిస్తున్నట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. సిబిఐ అరెస్టును సవాల్ చేయడంతో పాటు రెండో పిటిషన్‌లో బెయిల్ కోసం అప్పీల్ చేశారు. ఇంతకుముందు ఆగస్టు 5న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై నివేదిక

- సిబిఐకి హైకోర్టు ఆదేశం

కొల్‌కతా : ఆర్‌జి కర్ ఆసుపత్రిలో అత్యాచారానికి, దారుణ హత్యకు గురైన బాధితురాలికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వస్తున్న అసహ్యకరమైన పోస్టులపై ఈ నెల 18లోగా నివేదిక ఇవ్వాలని సిబిఐను కొల్‌కతా హైకోర్టు గురువారం ఆదేశించింది. దురదృష్టకరమైన, క్రూరమైన సంఘటనలకు సంబంధించిన సైబర్ నేరాలపై దర్యాప్తు చేయాలని సిబిఐను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. పిటీషనర్ వ్యక్తం చేసిన ఆందోళనలను పరిశీలించాలని కూడా సిబిఐను హైకోర్టు కోరింది. ఈ మేరకు కొల్‌కతాలోని సిబిఐ జాయింట్ డైరెక్టర్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి టిఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఆదేశించింది. ఇలాంటి అసహ్యకరమైన పోస్టులను నిరోధించే మార్గం కనుగొనాలని సిబిఐను కోరింది. ఈ కేసుకు సంబంధించిన ఇతర పిటీషన్లతో పాటు విచారించేందుకు వీలుగా ఈ నెల 18లోగా నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది.

పోలీసులు లంచం ఇవ్వడానికి ప్రయత్నించారు : మెడికో తల్లిదండ్రులు

ఆగస్టు 9న తమ కుమార్తెపై అత్యాచారం, హత్య వెలుగులోకి వచ్చిన తరువాత ఒక సీనియర్ పోలీస్ అధికారి తమకు లంచం ఇవ్వడానికి ప్రయత్నించారని బాధితురాలి తల్లిదండ్రులు చెప్పారు. బుధవారం రాత్రి కొల్‌కతాలో నిర్వహించిన క్యాండిల్‌లైట్ మార్చ్‌లో వారు మాట్లాడుతూ మృతదేహాన్ని తమకు అప్పగిస్తున్న సమయంలో పోలీస్ అధికారి ఒకరు నగదు ఇవ్వడానికి ప్రయత్నించారని, తాము తిరస్కరించామని చెప్పారు. 'మీరు టెన్షన్‌లో ఉన్నారు. ఈ తెల్లకాగితంపై సంతకం పెట్టండి. మేము అవసరమైన ప్రక్రియలను పరిశీలిస్తాం' అని మృతురాలి తండ్రి తెలిపారు. పోలీసులపై అనుమానం ఉన్నందున తెల్లకాగితంపై సంతకం చేయలేదని, అయినా పలుమార్లు బలవంతంగా సంతకం చేయించేందుకు ప్రయత్నించారని చెప్పారు. 'పోలీసులు మొదటి నుంచి ఈ కేసును మూసివేయడానికి ప్రయత్నించారు' అని చెప్పారు.

భయం గుప్పెట్లో ముంపు మండలాలు

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ సమీపాన ఉన్న పెల్లి రేవు కాలువ ఉప్పొంగడంతో ఎగువ ప్రాంతాలైన పాతకోట, ధారగెడ్డ, గుర్తేడు పంచాయతీల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏలూరు జిల్లా రేపాకగొమ్ము, రుద్రంకోట, వేలేరుపాడు మధ్యగల రహదారిపైకి గోదావరి వరద నీరు చేరుకుంది. కుక్కునూరు మండలంలోని గొమ్ముగూడెం ముంపుబారిన పడింది. దీంతో, ఆ గ్రామంలోని వంద కుటుంబాలను దాచారంలోని పునరావాస కాలనీకి తరలించారు. పోలవరం ప్రాజెక్టు నుండి 9.41 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ట గోదావరి ఉరకలేస్తోంది. ఆచంట మండలం కోడేరు వద్ద వరద ఉధృతి 24 గంటల్లో మూడు అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. వరద ఉధృతి రీత్యా నరసాపురం-సఖినేటిపల్లి మధ్య పంటు రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

కాటన్ బ్యారేజీ వద్ద 11.75 అడుగుల నీటిమట్టం

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ రాత్రి 10.30 గంటలకు 11.75 అడుగుల నీటిమట్టం నమోదు కావడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీ 175 గేట్లను పైకిలేపి 10,04,528 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాలువలకు సాగు, తాగు నీటి అవసరాల నిమిత్తం 1,800 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

నిత్యావసర సరుకులు, దోమ తెరల పంపిణీ

గోదావరి వరదతో ముంపు బారిన పడిన అల్లూరి జిల్లా విఆర్.పురం మండలం చినమట్టపల్లి పంచాయతీ కన్నయ్యగూడెం గ్రామంలో సిపిఎం నాయకులు పర్యటించారు. అధికారులకు గ్రామవాసుల సమస్యలను వివరించారు. నిత్యావసర సరుకులు, దోమ తెరలను పార్టీ జిల్లా నాయకులు పూనం సత్యనారాయణ, సోయం చిన్నబాబు పంపిణీ చేశారు.

కేరళ ప్రజా పాలనను కేంద్రం అడ్డగిస్తున్నా..

అడుగు ముందుకే..

- మానవ వనరుల అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్
- రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానాలే కీలకం : కెకె.శైలజ
- 'కేరళ వామపక్ష ప్రభుత్వం - ప్రత్యామ్నాయ పాలన'పై విశాఖలో సెమినార్

సెమినార్‌లో మాట్లాడుతున్న కెకె.శైలజ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కేరళలో వామపక్ష ప్రత్యామ్నాయ పాలన అనేక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడుగడుగునా ఆర్థిక, సామాజిక ఆటంకాలు సృష్టిస్తూ పాలనపై దాడి చేస్తోందని కేరళ పూర్వ ఆరోగ్య శాఖ మంత్రి, డాక్టర్ కెకె శైలజ తెలిపారు. అయినప్పటికీ కేరళ ప్రభుత్వం అడుగు ముందుకే వేస్తోందని ఉద్ఘాటించారు. రాష్ట్రాల అభివృద్ధికి ప్రజా ప్రత్యామ్నాయ విధానాలే కీలకమని తెలిపారు. 'కేరళ వామపక్ష ప్రభుత్వం-ప్రత్యామ్నాయ పాలన' అన్న అంశంపై విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యాన గురువారం సదస్సు జరిగింది. సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అధ్యక్షత వహించిన సదస్సుకు డాక్టర్ కెకె శైలజ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, మానవ వనరుల అభివృద్ధిలో వామపక్ష ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజానుకూల విధానాలతో అక్షరాస్యతలోనూ, వైద్య సదుపాయాల్లోనూ దేశానికే కేరళ ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వానికి అన్ని రకాలుగా సహాయ నిరాకరణ చేయడమే కాకుండా ఆర్థిక వనరులను కేరళ నుంచి లాక్కొంటూ పరిపాలనను అడ్డుకునే చర్యలకు పాల్పడుతోందన్నారు. అందరికీ ఉచిత రేషన్, కుటుంబ ఆరోగ్యశ్రీ, పెన్షన్, ఉచిత ఇల్లు, విద్య లక్ష్యాలను సాధించడంలో దేశంలో నెంబర్ వన్‌గా కేరళ నిలిచిందని తెలిపారు. రాష్ట్ర పన్నుల వాటాలో 70 శాతం వాటా రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉండగా కేవలం 30 శాతం మాత్రమే ఇచ్చి రాష్ట్ర నిధులను కేంద్రం కొల్లగొడుతోందన్నారు. ఆ 30 శాతం వాటాను కూడా కోర్టు జోక్యం చేసుకున్నాక ఇచ్చినట్టు గుర్తు చేశారు.

దేశంలో కొన్ని రాష్ట్రాలను కలుపుకుని హక్కులు, ఆర్థిక సాయం కోసం కేంద్రంతో కేరళ ప్రభుత్వం పోరాడుతోందని, దీన్ని కొనసాగిస్తామని చెప్పారు. భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాల దోపిడీకి దేశాన్ని వదిలేయకుండా కష్టజీవులు, రైతులు, ప్రజల సంక్షేమం కోసం కేరళ ప్రభుత్వం పాటుపడుతుందనే పాలకవర్గాలకు కంటగింపుగా ఉందన్నారు. కోవిడ్, నిఫా వంటి విపత్కర సందర్భాల్లో కేరళ ప్రజలకు వైద్యపరంగా అండగా నిలిచి ప్రాణాలను కాపాడినందుకుగానూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) మన్ననలను పొందామన్నారు. స్కూళ్లన్నింటినీ కార్పొరేట్‌కు దీటుగా మార్చామని తెలిపారు. దీంతో ఆరు లక్షల మంది పిల్లలు ప్రయివేట్ నుంచి ప్రభుత్వ స్కూళ్లలో పునర్‌ప్రవేశం చేశారన్నారు. కనీస వేతనం కేరళలో అనేక చోట్ల రోజుకు రూ.1200 ఉండడంతో బీహార్ నుంచి కుటుంబాలతో సహా అక్కడకొచ్చి జీవిస్తున్నారని తెలిపారు. ఇఎంఎస్.నంబూద్రిపాద్ కేరళ తొలి కమ్యూనిస్టు ముఖ్యమంత్రిగా అందించిన సేవలను గుర్తు చేశారు. ఆ స్ఫూర్తి, పోరాటాలతోనే నేడు ప్రభుత్వాన్ని నడిపిస్తూ కమ్యూనిస్టు పార్టీని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, బి.పద్మ, బొట్టా ఈశ్వరమ్మ, బి.జగన్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి పాల్గొన్నారు. తొలుత పార్టీ సీనియర్ నాయకులు రుద్రరాజు సత్యనారాయణ (ఆర్‌ఎస్) మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హేమ కమిటీ నివేదిక నేపథ్యంలో పిటిషన్ల విచారణకు మహిళా జడ్జితో ప్రత్యేక బెంచ్

కోచి : మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై హేమ కమిటీ నివేదిక ప్రచురించబడిన నేపథ్యంలో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాల (పిల్)ను విచారించేందుకు మహిళా న్యాయమూర్తి జస్టిస్ సి.ఎస్.సుధతో ప్రత్యేక బెంచ్‌ను కేరళ హైకోర్టు గురువారం ఏర్పాటు చేసింది.

సవరణలతో సహా హేమ కమిటీ నివేదికను విడుదల చేయాలని రాష్ట్ర సమాచార కమిషన్ (ఎస్‌ఐసి) ఇచ్చిన ఆదేశాలను సమర్థిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలపై నిర్మాత సజిమోన్ పరయిల్ దాఖలు చేసిన అప్పీల్‌ను కేరళ హైకోర్టు బెంచ్, ప్రత్యేక బెంచ్‌కు నివేదించింది.

రాష్ట్రం నుంచి ఇద్దరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

- అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రానికి చెందిన ఇద్దరు, తెలంగాణకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు 'జాతీయ ఉపాధ్యాయ అవార్డు-2024'లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ప్రదానం చేశారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కూనాటి సురేష్, కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన ఫిజిక్స్ ఉపాధ్యాయులు మిద్దె శ్రీనివాసరావుకు ఈ అవార్డులు దక్కాయి. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ఈ అవార్డులను అందజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కేంద్ర విద్యాశాఖ ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఏటా సెప్టెంబరు 5న అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 82 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిలో 50 మంది డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసి, 16 మంది హయ్యర్ ఎడ్యుకేషన్, 16 మంది మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంటు నుంచి ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రంతోపాటు రూ.50 వేల నగదు బహుమతిని రాష్ట్రపతి అందజేశారు.

శ్రీనివాసరావు, సురేష్‌లకు అవార్డులు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

బిజెపి సర్కారు నిర్వాకం వల్లే ఆర్యన్ హత్య

- ఆ కుటుంబానికి తగిన భద్రత, నష్ట పరిహారం అందించాలి
- ఆయన సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

హర్యానాలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మత విద్వేష విధానాలే 19 ఏళ్ల ఆర్యన్ మిశ్రాను గోగూండాలు హత్య చేయడానికి కారణమయ్యాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ విమర్శించారు. ఫరీదాబాద్‌లోని ఆర్యన్ కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ప్రతినిధులు గానీ, బిజెపి నాయకులు గానీ ఇప్పటివరకూ ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం శోచనీయమని అన్నారు. ఇందుకు తగిన మూల్యం చెల్లించేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం చాలా క్రూరమైన వైఖరితో ఉందని, గోసంరక్షణ పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం కల్పించిందని విమర్శించారు. ఈ హత్యకు ప్రభుత్వం, పోలీసులు ఇద్దరిదీ సమాన బాధ్యతని పేర్కొన్నారు. ఆవు పేరుతో జరుగుతున్న అన్ని హింసల్లో పోలీసులు పాల్గొంటున్నారని, అక్రమంగా తుపాకులు కలిగి ఉన్న దుండగులు ఆర్యన్‌ను 30 కిలోమీటర్లు వెంబడించి హత్య చేయడం ఊహించలేని విషయమని అన్నారు. దేశ రాజధానికి సమీపంలోని ఫరీదాబాద్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుందని, ముస్లిం అయితే హత్య చేసే పరిస్థితిలో దేశం ఉందని విమర్శించారు. ముస్లిం అనుకొని ఆర్యన్‌ను హత్య చేశారని, ఆయన బ్రాహ్మణుడైనందున మాత్రమే చర్చ జరుగుతోందని అన్నారు. గోవు పేరుతో జరుగుతున్న హత్యలపై ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మౌనంగా ఉన్నారని విమర్శించారు. ఆర్యన్ కుటుంబానికి తగిన భద్రత కల్పించి నష్ట పరిహారం అందించాలని, ఆయన సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బృందాకరత్ డిమాండ్ చేశారు. కుటుంబానికి పూర్తి న్యాయ సహాయం అందజేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

ఆర్యన్ తల్లిని ఓదార్చుతున్న బృందా కరత్

కన్నీరుమున్నీరైన ఆర్యన్ కుటుంబం

సిపిఎం నాయకులతో కలిసి బృందా కరత్ ఆర్యన్ ఇంటికి చేరుకున్నారు. ఆర్యన్ చిత్రపటం వద్ద కూర్చొని, తాము ఎదుర్కొన్న విషాదాన్ని ఆర్యన్ సోదరుడు ఆదర్శ్ తొలుత వివరించాడు. బృందాకరత్ ఎదుట ఆర్యన్ తల్లి ఉమ కన్నీరుమున్నీరయ్యారు.

ముస్లిం అయితే హత్య చేస్తారా? సియానంద్ తండ్రి ఆవేదన

ఆర్యన్ తండ్రి సియానంద్ మిశ్రా కన్నీళ్లుపెట్టుకుంటూ తన ఆవేదనను బృందాకరత్ వద్ద వెళ్లగక్కారు. "ఆవు పేరుతో హిందూ - ముస్లిం విద్వేషాలు ఎందుకు పెంచుతున్నారు. ఆర్యన్ హిందువు. అయోధ్యకు నడిచి వెళ్లాడు. ఢిల్లీ జామా మసీదులో జరిగిన ఈద్ విందులో తన ముస్లిం స్నేహితులతో కలిసి భోజనం చేశాడు. వాళ్లిచ్చిన ఖర్జూరాలు, జీడిపప్పు ఇంటికి తెచ్చేవాడు. ముస్లిం వేడుకల్లోనూ సంతోషంగా పాల్గొన్నాడు. ఆవు పేరుతో మనిషిని చంపే క్రూరత్వం అంతం కావాలి. గోరక్షకులకు మనుషులను చంపే స్వేచ్ఛ ఇచ్చింది ఎవరు? ఆర్యన్ ముస్లిం అని అనుకున్నానని, అతను బ్రాహ్మణుడని తనకు తెలియదని ప్రధాన నిందితుడు అనిల్ కౌశిక్ చెబుతున్నాడని, ముస్లిం అయితే చంపడమేనా?" అని సియానంద్ ప్రశ్నించారు. నిందితుడు మంచివాడని, తప్పు చేశాడని, మౌనంగా ఉండాలని పోలీసులు తనతో చెప్పారని సియానంద్ తెలిపారు. కారు వెనుక సీటులో ఉన్న తన కుమారుడిని మాత్రమే రెండుసార్లు ఎలా కాల్చారని ప్రశ్నించగా, ఎవరి వద్దా సమాధానం లేదన్నారు. హర్యానా ప్రభుత్వం తమ కుమారుడికి న్యాయం చేస్తుందన్న ఆశలేదని, మీరే న్యాయం చేయాలని కోరారు. ఆ తరువాత కొద్దిసేపటికే సియానంద్ కళ్లుతిరిగి పడిపోయారు. వెంటనే ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. చాలా రోజులుగా తన తండ్రి భోజనం చేయడం లేదని ఆదర్శ్ చెప్పారు.

సింగపూర్ ప్రధానితో మోడీ

భారత్‌లో పలు సింగపూర్‌లను సృష్టిస్తాం

- సింగపూర్ పర్యటనలో ప్రధాని మోడీ
- సెమీకండక్టర్లపై సహా పలు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు

సింగపూర్ సిటీ : భారత్ అనుసరించే ప్రాచ్య దేశాల (యాక్ట్ ఈస్ట్) విధానంలో సింగపూర్ చాలా కీలకమైనదని, భారత్ గడ్డపై అనేక సింగపూర్ తరహా విజయ కథనాలు సృష్టించాలని భారత్ ఆకాంక్షిస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. మోడీ గురువారం సింగపూర్‌లో పర్యటించారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీలో పలు కీలకాంశాలపై చర్చలు జరిపారు. సెమీ కండక్టర్లపై ఒప్పందంతో సహా పలు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. వచ్చే ఏడాదికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 60ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సింగపూర్‌లో వచ్చే ఏడాది తిరువల్లువూర్ కల్చరల్ సెంటర్ ఆఫ్ ఇండియాను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. "సింగపూర్ అన్ని వర్ధమాన దేశాలకు ఒక స్ఫూర్తిదాయకం. అటువంటి సింగపూర్‌లను అనేకంగా భారత్‌లో సృష్టించానుకుంటున్నాం" అని మోడీ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలు రెండు దేశాలను దగ్గర చేస్తాయని పేర్కొన్నారు. అంతకుముందు బ్రూనైలో పర్యటించి బుధవారం సింగపూర్ చేరుకున్న మోడీకి పార్లమెంట్ హౌస్ వద్ద ఘనమైన స్వాగతం లభించింది. రక్షణ, భద్రత, సముద్ర జలాలు, విద్య, ఎఐ, ఫిన్‌టెక్, కొత్త సాంకేతికతలు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల్లో ప్రస్తుతమున్న సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై, మయన్మార్‌లో హింసపై ఇరువురు నేతలు చర్చించారు.

ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమల నుండి వస్తున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు గానూ సెమీ కండక్టర్ రంగంలో కలిసి పనిచేయడానికి ఇరు దేశాల నిబద్ధతకు తాజా ఒప్పందం దోహదం చేస్తుందని సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి గాన్ కిమ్ యాంగ్ వ్యాఖ్యానించారు. సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రముఖ సింగపూర్ కంపెనీ ఎఇఎం ఫ్యాక్టరీని మోడీ సందర్శించారు. సైబర్ సెక్యూరిటీకి సాయపడే డిజిటల్ లింకేజెస్, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కూడా ఒప్పందాలు కుదిరాయి.

మోడీ ఎందుకు క్షమాపణ చెప్పారు?

- సాంగ్లీ బహిరంగ సభలో రాహుల్

సాంగ్లీ : మహారాష్ట్రలో శివాజీ మహారాజ్ విగ్రహం కూలిపోయిన ఘటనకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎందుకు క్షమాపణ చెప్పారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. మహారాష్ట్రలోని సాంగ్లీలో మాజీ మంత్రి, భారతి విద్యాపీఠ్ వ్యవస్థాపకులు పతంగరావు కదమ్ విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'తప్పు జరగకపోతే, క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదు. మోడీ క్షమాపణలు చెప్పడానికి మూడు కారణాలు ఉండొచ్చు. మొదటిది ఈ కాంట్రాక్ట్‌ను ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థకు ఇవ్వడం, రెండోది నిర్మాణ సమయంలో అవినీతి, మూడో కారణం విగ్రహాన్ని నిర్మించినా అది నిలబడి ఉండేలా చేయడంలో విఫలం కావడం' అని అన్నారు. కేవలం శివాజీ మహారాజ్‌కు మాత్రమే కాకుండా, మహారాష్ట్రలో ప్రతి ఒక్కరికీ మోడీ క్షమాపణలు చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎన్‌సిపి అధ్యక్షులు శరద్‌పవార్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ గాజాలో రెండో విడత పోలియో వ్యాక్సినేషన్

గాజా : గాజాలో పోలియో క్యాంపెయిన్ రెండో దశ గురువారం నుండి ప్రారంభమైంది. ఇప్పటివరకు మొదటి దశలో 1,87,000 మంది చిన్నారులకు టీకాలు వేసినట్లు యుఎన్ పాలస్తీనియన్ రెఫ్యూజీ ఏజన్సీ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ గాజాలోని రఫా, ఖాన్ యూనిస్ నగరాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైందని పేర్కొంది. ఇజ్రాయిల్ దాడితో ఈ రెండు నగరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని, వేలాది మంది ఇతర ప్రాంతాలకు పారిపోయారని తెలిపింది. ఇజ్రాయిల్ దళాలు కాల్పులకు స్వల్ప విరామం ప్రకటించడంతో కార్యక్రమం విజయవంతమైనప్పటికీ, గాజాలో ఆసుపత్రి సహా పలు ప్రాంతాల్లో దాడులు కొనసాగిస్తూనే ఉందని పేర్కొంది. ఇజ్రాయిల్ దాడుల్లో పలువురు మరణించినట్లు గాజా వైద్య అధికారులు వెల్లడించారని శరణార్థుల సంస్థ తెలిపింది. ఈ క్లిష్ట సమయంలో, కుటుంబాలను, మానవతావాద కార్యకర్తలను కాపాడేందుకు ఈ విరామాన్ని గౌరవించాలని పేర్కొంది.

తొలి అంతర్జాతీయ కృత్రిమ మేథస్సు ఒప్పందంపై సంతకాలు చేయనున్న అమెరికా, బ్రిటన్, ఇయు దేశాలు

బ్రస్సెల్స్ : మొట్టమొదటి అంతర్జాతీయ కృత్రిమ మేథస్సు (ఎఐ) ఒప్పందంపై అమెరికా, బ్రిటన్, ఇయు దేశాలు సంతకాలు చేయనున్నాయని యూరప్ మానవ హక్కుల మండలి వెల్లడించింది. 57 దేశాల మధ్య ఏళ్ల తరబడి సుదీర్ఘ చర్చలు సాగిన అనంతరం ఎఐ ఒప్పందాన్ని మేలో ఆమోదించారు. ఇప్పుడు సంతకాలు జరుగనున్నాయి. బాధ్యతాయుతమైన ఈ ఆవిష్కరణను పెంచి పోషిస్తూనే, దీనివల్ల తలెత్తే ముప్పులను కూడా ఈ ఒప్పందం పరిష్కరించనుంది. సాంప్రదాయబద్ధమైన మన విలువలు, అంటే మానవ హక్కులు, చట్టబద్ధ పాలన వంటి వాటిని తోసిపుచ్చకుండా కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకునే దిశగా ఈ ఒప్పందం ప్రధానమైన ముందడుగు అని బ్రిటన్ న్యాయశాఖ మంత్రి హబానా మహమూద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎఐ వ్యవస్థల వల్ల బాధితులయ్యే వ్యక్తుల మానవ హక్కుల పరిరక్షణపై ఈ ఒప్పందం ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తోంది. గత నెల్లో అమల్లోకి వచ్చిన ఇయు ఎఐ చట్టంతో దీనికి సంబంధం లేదు. ఇయు అంతర్గత మార్కెట్‌లో ఎఐ వ్యవస్థల అభివృద్ధి, వినియోగం, మోహరింపుపై సమగ్ర నియంత్రణలను ఇయు ఎఐ చట్టం విధిస్తోంది.

జమ్ముకాశ్మీర్‌లో జోరుగా నామినేషన్లు

- సెంట్రల్ షల్తెంగ్ నుంచి కాంగ్రెస్ చీఫ్
- బుద్గామ్ నుంచి ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : పదేళ్ల తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న జమ్ముకాశ్మీర్‌లో నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. గురువారం సెంట్రల్ షల్తెంగ్ నియోజకవర్గం నుంచి జమ్ముకాశ్మీర్ పిసిసి చీఫ్ తారిఖ్ హమీద్ కర్రా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు వందేళ్ల జమ్ముకాశ్మీర్ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. 'నియంతృత్వానికి' వ్యతిరేకంగా పోరాడానికి ఎన్‌సిపి, కాంగ్రెస్‌ల పొత్తు అవసరమని అన్నారు. బుద్గామ్ నియోజకవర్గం నుంచి మాజీ ముఖ్యమంత్రి, ఎన్‌సి అధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా గురువారం నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఢిల్లీతో పోరాడి మన గుర్తింపు సాధించాలి. మనకు అనేక సవాళ్లు ఎదురుకానున్నాయి. బిజెపి మన ఓట్లను చీల్చడానికి ప్రయత్నం చేస్తుంది. కానీ మనం మన స్వరాలను బలహీనం చేసుకోవద్దు' అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒమర్ అబ్దుల్లా బుధవారం గందర్‌బల్ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. 90 స్థానాలు ఉన్న జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతున్నాయి. మొదటి దశ ఈ నెల 18న, రెండో దశ ఈ నెల 25న, మూడో దశ అక్టోబర్ 1న నిర్వహిస్తున్నారు. రెండో దశలో నామినేషన్ దాఖలకు గురువారమే చివరి రోజు. కాశ్మీర్‌లోని శ్రీనగర్, గందర్‌బల్, బుద్గామ్ సెగ్మెంట్లు, జమ్మూలోని రాజౌరి, పూంచ్, రియాసి జిల్లాల్లో 26 సెగ్మెంట్లులో రెండో దశ ఎన్నికలు జరగనున్నాయి.

తొలి జాబితాతోనే తిరుగుబాటు

- హర్యానా ఎన్నికల్లో బిజెపికి చుక్కలు
- ఎమ్మెల్యే లక్ష్మణ్‌దాస్‌సహా 20 మంది గుడ్‌బై

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 67 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించిన దగ్గర నుంచే బిజెపిలో తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. టిక్కెట్ దక్కకపోవడంతో పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలతోపాటు, కీలక నాయకులు బిజెపికి వీడ్కోలు చెబుతున్నారు. ఇప్పటికే రెజ్లర్లు, రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న బిజెపికి ఈ పరిణామం ప్రాణసంకటంగా మారింది. రతియా రిజర్వ్ నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మణ్‌దాస్ నాపా గురువారం బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు. ఇంధన, జైళ్లశాఖ మంత్రి రంజిత్ సింగ్ చౌతాలాతోపాటు పలువురు లక్ష్మణ్‌దాస్ బాటలోనే నడుస్తున్నారు.

ఇప్పటి వరకు బిజెపి వీడిన నేతలు

ఇంద్రి అసెంబ్లీ స్థానానికి టికెట్ రాకపోవడంతో హర్యానా బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి కరణ్ దేవ్ కాంబోజ్ పార్టీ పదవులకు రాజీనామా చేశారు. దాద్రీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వికాస్ అలియాస్ బల్లె రాజీనామా చేశారు. బిజెపి యూత్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, సోనిపట్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి అమిత్ జైన్, ఉక్లానా ఎమ్మెల్యే షంషేర్ గిల్, హర్యానా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సుఖ్‌విందర్ మండి పార్టీకి రాజీనామా చేశారు. హెచ్‌ఎస్‌ఎఎమ్ బోర్డు చైర్మెన్ పదవికి ఆదిత్య చౌతాలా రాజీనామా చేశారు. పానిపట్‌లో బిజెపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అషు షేరా రాజీనామా చేశారు. సవితా జిందాల్ బిజెపికి రాజీనామా చేసి, హిసార్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మాజీమంత్రి బచన్ సింగ్ ఆర్య బిజెపిని వీడారు. రంజిత్ చౌతాలా మంత్రి పదవికి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. మాజీమంత్రి బిషంబర్ వాల్మీకి బిజెపికి రాజీనామా చేశారు.90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 8న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి.

వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడుల పెంపు

- ఎఐకెఎస్ డిమాండ్
- కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలపై ఉద్యమించాలని పిలుపు

న్యూఢిల్లీ : వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) డిమాండ్ చేసింది. డిజిటలైజేషన్ పేరుతో కార్పొరేట్ల చేతుల్లో వ్యవసాయ రంగాన్ని పెడుతున్నారని, కానీ ఇది రైతాంగం జీవనోపాధికి ముప్పుగా పరిణమించిందని పేర్కొంది. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చింది. భారతదేశంలో అధిక భాగం రైతుల్లో చిన్న, సన్నకారు రైతులు, భూమిలేని, కౌలు రైతులు వున్నారు. బడా వ్యాపారవేత్తల డిజిటలైజేషన్‌లో వీరిని కూడా చేర్చినట్లైతే ఇక మొత్తంగా వ్యవసాయ ఉత్పత్తులపై కార్పొరేట్లు ఆధిపత్యం చెలాయిస్తారని, రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని ఎఐకెఎస్ పేర్కొంది. ఈ నెల 2వ తేదీన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (డిఎఎం)కు అధిక ప్రాధాన్యతనిస్తూ ఏడు కొత్త పథకాలను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. రైతుల ఆదాయాన్ని పెంచేందుకే ఈ ప్రాజెక్టు అని ప్రభుత్వం చెబుతోంది వ్యవసాయం, సంబంధిత రంగాలకు రూ.14వేల కోట్ల కేటాయింపులను ఆమోదించింది. అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడిదారుల డిమాండ్లకు అనుగుణంగా భారత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని ఎఐకెఎస్ పేర్కొంది.

వ్యవసాయ పరిశోధనను 'ఆధునీకరించడానికి' ప్రకటించిన పథకంలో కేంద్రప్రభుత్వ స్వేచ్ఛా మార్కెట్ ప్రవృత్తి స్పష్టంగా కనిపిస్తోంది. నయా ఉదారవాద నూతన విద్యావిధానం (ఎన్‌ఇపి)కు అనుగుణంగా వుండేలా వ్యవసాయరంగ పరిశోధనను ఆధునీకరిస్తున్నామని పేర్కొంది. అంటే దీనివల్ల ప్రభుత్వ పెట్టుబడులు వ్యవసాయ రంగంలో మరింత తగ్గిపోతాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా ఎజెండాకు రూపమివ్వడంలో డిజిటల్, వ్యవసాయ కార్పొరేషన్ల ప్రభావం ఎక్కువవుతుందని ఎఐకెఎస్ పేర్కొంది. బేయర్, సింజెటా, అమెజాన్ సహా బహుళజాతి కార్పొరేషన్లు భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్)తో ఒప్పందాలపై సంతకాలు చేయడం ద్వారా పెద్దఎత్తున దేశ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో వీటిని చూడాల్సి వుంటుంది. 2024-25 బడ్జెట్‌లో ప్రైవేట్ పరిశోధనకు ప్రభుత్వ నిధులు ఇస్తామని కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని ఎఐకెఎస్ గుర్తు చేసింది. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించడానికి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పాల్పడుతున్న నీచపుటెత్తుగడల పట్ల జాగ్రత్తగా వుండాల్సిందిగా రైతులను ఎఐకెఎస్ హెచ్చరించింది. దేశవ్యాప్తంగా రైతులందరూ ఐక్యతతో కార్మికులను, ఇతర ప్రజలను కలుపుకుని ఈ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చింది.

కేంద్రప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని కోరింది. సేకరణకు హామీ కల్పిస్తూ సి2 ప్లస్ 50శాతంతో కనీస మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయ ఉపకరణాలన్నింటిపై జిఎస్‌టిని ఉపసంహరించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని, రైతుల రుణ భారాన్ని రద్దు చేయాలని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది.

మీకోసం

వెల్లుల్లిని బాగా నూరి గంటకోసారి వాసన పీలుస్తూ ఉంటే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

భయంతో ఏ పనిచేసినా విజయాన్ని సాధించలేము. వివేకంతో చేసే పని సత్ఫలితాన్నిస్తుంది.

JEEVANA జీవన the family

అల్లరి కోతి

ఒక పట్టణ కూడలిలో చాలా దుకాణాలు ఉన్నాయి. అక్కడే చెట్టుపై ఒక అల్లరి కోతి నివసిస్తోంది. దుకాణదారులు తమ పనుల్లో లీనమైనప్పుడు అది దుకాణాల నుండి పండ్లు, మిఠాయిలు దొంగిలించి తినేది. దాంతో దుకాణదారులు కోతి ఆహారాన్ని దొంగిలించకుండా ఉండేలా కట్టుదిట్టం చేశారు. మరికొందరైతే అజాగ్రత్తగా ఉన్నట్టు నటిస్తూ, కోతిని నమ్మించి, అది రాగానే తమ దగ్గర సిద్ధంగా ఉన్న కర్రతో బడితపూజ చేసేవారు. ఇక దుకాణదారులను ఏమార్చడం అంత సులభమైన పని కాదని కోతికి అర్థమయ్యింది. అప్పుడే దానికొక ఆలోచన వచ్చింది. ఆ చెట్టుకింద ఎప్పటినుండో ఒక ముసలి బిక్షగాడు జీవిస్తున్నాడు. అతడు కాళ్ళు అరిగేలా ఊరంతా తిరిగి ఆహారాన్ని సంపాదించి మధ్యాహ్నానికి చెట్టు కిందికి చేరుతాడు. ఆ సంగతి తెలిసిన కోతి భిక్షగాడు వచ్చేవరకూ ఎదురుచూసి, అతడు రాగానే ఒక్కసారిగా అతనిపై దూకి, అతని చేతిలో ఉన్న ఆహారాన్ని లాక్కొని తినింది.

చలికాలం మొదలు కావడంతో, దానికి ఆరోజు రాత్రి చాలా చలిగా అనిపించింది. ఉదయం నిద్ర లేచి, ఊర్లోకి వెళ్ళి, ఒక ఇంటి మిద్దెపై ఆరవేసిన దుప్పటిని లాక్కొని చెట్టుపైకి చేరింది. ఆ దుప్పటి కప్పుకుని రాత్రికి చక్కగా నిద్రపోవాలని అనుకుంది. మధ్యాహ్నం కావస్తుండగా దానికి ఆకలివేసి, చెట్టు కిందికి చూసింది. ఆ ముసలివాడు ఇంకా పడుకొనే ఉండడం చూసి ఆశ్చర్యపోయింది.

నిశితంగా గమనిస్తే, ఆ ముసలివాడు గజగజ వణుకుతున్నాడు. అతనికి జ్వరం వచ్చి ఉండవచ్చని కోతి భావించింది. తన దగ్గర ఉన్న దుప్పటిని ఆ ముసలాయనకు కప్పింది. ఎదురుగా ఉన్న దుకాణంలోని కుర్రాడు అది గమనించి, వీడియో తీసి, దుకాణదారులందరికీ పంపాడు. ఆ ముసలాయన జ్వరంతో బాధపడుతున్న సంగతి ప్రభుత్వాసుపత్రికి తెలియజేశాడు. ఆసుపత్రి వారు వచ్చి, ముసలాయనను ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. ముసలాయనకు కోతి చేసిన మేలు గురించి అందరూ చర్చించుకున్నారు. ఆ సంఘటనతో కోతికి మంచి పేరు వచ్చింది.

అప్పటి నుండి దుకాణదారులందరూ తమ దగ్గర ఉన్న పండ్లను, మిఠాయిలను ప్రేమతో కోతికి తినిపించేవారు. అప్పటి నుండి కోతి అల్లరిచేయడం మానేసింది.

- పేట యుగంధర్, 94925 71731



లెక్క తేల్చండి

చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

నేను గీసిన బొమ్మ

గెద్దాడ స్వాతి,
6వ తరగతి, ఎంపిపియుపి స్కూల్, నడవపల్లి,
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సరికొత్త బోధనకు జాతీయ గౌరవం!

ఈ ఇద్దరు ఉపాధ్యాయులూ విద్యాబోధనలో కొత్త పద్ధతులను అవలంబించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను ఉపయోగించి, సులభంగా అర్థమయ్యే బోధనా విధానాలను ముందుకు తెచ్చారు. అనేకమంది ఉపాధ్యాయులు వారిని అనుసరించేలా; లక్షలాది విద్యార్థులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడేలా వివిధ పాఠ్యాంశాలను ఆన్‌లైన్ ద్వారా బోధించారు. వారి కృషికి గుర్తింపుగా ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం వారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రకటించి, గురువారం ఢిల్లీలో రాష్ట్రపతి సమక్షాన గౌరవం అందించింది. ఆ ఇద్దరు ఉపాధ్యాయులు

కూనాటి సురేష్, మద్ది శ్రీనివాసరావు.

మద్ది శ్రీనివాసరావు.

సులభంగా సోషల్ పాఠాలు

శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన కూనాటి వెంకట సురేష్ 2001 డిఎస్సీలో స్కూలు అసిస్టెంట్‌గా ఎంపికై, వరదయ్యపాలెం మండలం బత్తలపల్లం ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా చేరారు. ప్రస్తుతం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. సోషల్ పాఠ్యాంశాలను సులభంగా బోధించేందుకు వీలుగా స్వయంగా ఆడియో, వీడియోలు రూపొందించారు. కంప్యూటర్, టీవీ సాయంతో విద్యార్థులకు బోధిస్తున్నారు. రూ.1.50 లక్షల విలువ చేసే ప్రొజెక్టరు, ఇతర పరికరాలను ఆయనే సమకూర్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు ఈ తరహా బోధనను తెలుసుకుని ఆచరిస్తున్నారు.

సురేష్ పాఠ్యపుస్తక రచయిత కూడా. ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాలను అనువదించారు. అంధ విద్యార్థుల కోసం ఆడియో ఫైల్స్‌ను



కూనాటి సురేష్

తయారుచేశారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో వేలాదిమంది విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పాఠాలను బోధించారు. ఉపాధ్యాయుల శిక్షణ నిమిత్తం ఫోరంను స్థాపించటంలో రాష్ట్రస్థాయిలో కీలకపాత్ర పోషించారు. సోషల్ స్టడీస్ డిజిటల్ కంటెంట్‌ను రూపొందించి, వేలాదిమంది ఉపాధ్యాయులకు అందించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రావీణ్య ఫౌండేషన్ వారి సహకారంతో 2500 పాఠశాలల్లో ఐదు లక్షల మంది పిల్లలకు ఉపయోగపడేలా కంప్యూటర్ విద్యను ఉచితంగా అందజేశారు. 2010 నుంచి 'గురుదేవా డాట్ కామ్' వెబ్‌సైట్ నిర్వహిస్తున్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు అవసరమైన డిజిటల్ లెస్సన్ ప్లాన్లు, పవర్ పాయింట్లు, వీడియోలు, క్వశ్చన్ పేపర్లు, ప్రిన్సిపుల్స్ ఆఫ్ వాల్యుయేషన్‌లు వేలాదిమందికి అందజేశారు. వర్కుబుక్‌లను తయారుచేశారు. దాదాపు 1000 చిత్రాలు, మ్యాపులతో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా 'పిక్టోరియల్ సోషల్ స్టడీస్' పుస్తకాన్ని తయారుచేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మెటీరియల్‌ను తయారుచేశారు. విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల్లో తమ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. తాను పనిచేసే పాఠశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నారు. డిజిటల్ కంటెంట్ క్రియేటర్‌గనూ, కంటెంట్ రివ్యూవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

సైన్స్ ప్రాజెక్టులకు పెద్ద పీట

కృష్ణా జిల్లా గుడివాడలోని ఎస్‌పిఎస్ మున్సిపల్ హైస్కూలులో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మిద్దె శ్రీనివాసరావు ... ఉద్యోగంలో చేరిన నాటి నుంచి విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధన చేస్తున్నారు. 9, 10 తరగతులకు భౌతిక రసాయనశాస్త్రం పాఠ్య పుస్తక రచయితగా ఉన్నారు. 7వ తరగతి సామాన్య రసాయనశాస్త్రం రచయితల్లో ఆయన ఒకరు. ఫిజికల్ సైన్స్ మాడ్యూళ్లు రచయిత కూడా. గత ఆరేళ్లుగా 'శ్రీని సైన్స్ మైండ్' వెబ్‌సైట్‌ను తయారుచేసి ఆంధ్ర, తెలంగాణాలోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు నిరంతరాయంగా హ్యాండ్‌బుక్స్, స్టడీమెటీరియల్, లెసన్‌ప్లాన్ బుక్స్, పవర్ పాయింట్ లెసన్స్, ల్యాబ్ యాక్టివిటీస్ అందజేస్తున్నారు. ఇంటర్మీడియట్‌లో బాలికల డ్రాపౌట్స్‌ను తగ్గించటం కోసం దాతల సహాయంతో రూ.3 లక్షల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. డిస్ట్రిక్ట్ అప్‌కాస్ట్ కోఆర్డినేటర్‌గా గత రెండేళ్లుగా పనిచేస్తున్నారు. సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ రెండుసార్లు జాతీయ స్థాయిలో కృష్ణా జిల్లా ప్రాజెక్టులను పంపించారు. దూరదర్శన్ సప్తగిరి ఛానల్‌లో 'విద్యా అమృతం', 'విద్యావారధి' కార్యక్రమాల ద్వారా 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పాఠాలను బోధించారు. 2023లో ఆయన తయారు చేసిన ఇన్నోవేటివ్ సైన్స్ క్యాలెండర్ ఎంతోమందిని ఆకట్టుకుంది. తన యూట్యూబ్ ఛానల్ ద్వారా నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్, పరీక్ష పే చర్చ వంటి కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చారు. విద్యాశాఖ ద్వారా రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ వర్కుషాపుల్లో సబ్జెక్టు నిపుణుడిగా పాల్గొని మోడల్ పేపర్లు, మెటీరియల్స్‌ను తయారుచేశారు. తమ విద్యార్థులు ట్రిపుల్ ఐటిల్లో సీట్లు సాధించేలా కృషి చేస్తున్నారు. సైన్స్ ప్రాజెక్టు అంశాలు, ల్యాబ్ అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తున్నారు. ఒత్తిడిలేని విద్యాబోధనకు 'జాయ్ ఫుల్ లెర్నింగ్'ను ప్రోత్సహిస్తున్నారు.

- యడవల్లి శ్రీనివాసరావు

పోరాట యోధుడు ఆర్.ఎస్

ప్రజాశక్తి- పశ్చిమగోదావరి డెస్క్

వయోభారంతో కన్నుమూసిన సిపిఎం సీనియర్ నేత రుద్రరాజు సత్యనారాయణరాజు చాలామందికి ఆర్‌ఎస్‌గా సుపరిచితులు. 1928లో పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడలో రుద్రరాజు గోపాలరాజు, సూరమ్మ దంపతులకు మూడో సంతానంగా జన్మించారు. ఆర్‌ఎస్‌కు ముగ్గురు సోదరులు, ఇద్దరు చెల్లెళ్లు. తల్లి...ఆర్‌ఎస్..చిన్న వయస్సులోనే మృతిచెందగా, తండ్రి 20 ఏళ్ల వయస్సులో మరణించారు. ప్రాథమిక విద్యాభ్యాసం నాలుగో తరగతి వరకూ చించినాడలోనే సాగింది. అనంతరం నరసాపురం టేలర్ హైస్కూల్లో టెన్త్ వరకూ చదివారు. భీమవరంలో ఉన్నత విద్య అభ్యసించారు. క్విట్ ఇండియా ఉద్యమం నడుస్తున్న ఆ తరుణంలో 'బ్రిటీష్ వాళ్లు పోవాలి... దేశానికి స్వాతంత్ర్యం కావాలి' అంటూ నినాదాలు రాసి స్వాతంత్ర్యోద్యమంతో మమేకమయ్యారు. 1947 జూన్ 6న కలగంపూడికి చెందిన సూర్యాకాంతంతో వివాహమైంది. సత్యనారాయణరాజు-సూర్యాకాంతం దంపతులకు ముగ్గురు కుమార్తెలు. భారతి, సుశీల, స్వరాజ్యమాత. ముగ్గురు అల్లుళ్లు...బ్యాంక్ మేనేజర్లుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. 2015 జులై 30న సూర్యాకాంతం ఆకస్మికంగా మృతి చెందారు. అంతకుముందు పదిరోజుల క్రితమే పెద్దకుమార్తె భారతి అనారోగ్యంతో మృతిచెందారు.

ఆర్‌ఎస్.. కమ్యూనిస్టు నేతగా ఎదగడానికి, నిర్బంధ కాలంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భార్య సూర్యకాంతం చేదోడువాదోడుగా నిలిచారు. ఆమె ఐద్వా నేతగా, సిపిఎం సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి ఉద్యమంలో ఉన్నప్పుడే నిర్బంధాలకు ఎదురొడ్డి నిలబడడం ఆర్‌ఎస్‌కు అలవాటైంది. 1951లో పూర్తి కాలం కార్యకర్తగా,

ఆర్.ఎస్. భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పిస్తున్న మంతెన సీతారాం, బి. బలరాం, ఎ రవి, తదితరులు

1952 నుంచి 1960 వరకూ దొడ్డిపట్ల ఫిర్కా ఆర్గనైజర్‌గా, జిల్లా కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 1964లో సిద్ధాంత విభేదాల నేపథ్యంలో ఆయన సిపిఎం వైపు ఉన్నారు. 1970లో వరంగల్‌లో జరిగిన రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు.

1950 తర్వాత చించినాడలో భూస్వాముల హత్యాకాండ పెద్ద ఎత్తున సాగింది. ఈ నిర్బంధ కాలంలో ఆర్‌ఎస్... చించినాడలోనే ఉంటూ... ఉద్యమం నడిపారు. భూస్వాములు కుట్ర చేసి అల్లూరి రామరాజు, బూసి ముసలయ్య, బూసి వెంకట్రావులను, తర్వాత కొద్ది రోజులకే రుద్రరాజు అయ్యపరాజు, తాళ్ల బసవమల్లయ్యలను కాల్చి చంపారు. దీంతో, చించినాడలో యువకులను ఆర్‌ఎస్ సమీకరించి రక్షణ దళాన్ని ఏర్పాటు చేసి భూస్వాములు లక్ష్యంగా చేసుకున్న రుద్రరాజు గోపాలరాజును కాపాడుకునేందుకు గట్టి ప్రయత్నం చేశారు. 1969లో సిపిఎం నరసాపురం తాలుకా కమిటీ కార్యదర్శిగా ఆర్‌ఎస్ ఎన్నికయ్యారు. కూలిరేట్ల పెంపు కోసం సాగించిన పోరుతో భూస్వాములు తట్టుకోలేకపోయారు. తర్వాత క్రమంలో పలువురిని హత్యగావించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. 1979లో చించినాడ మునసబు రుద్రరాజు రవీంద్రరాజు హత్య అనంతరం నిర్బంధం మరింతగా పెరిగింది. తర్వాత భీమవరం-నరసాపురం డివిజన్ కార్యదర్శిగా ఆర్‌ఎస్ బాధ్యతలు నిర్వర్తించారు. 1994-2004 మధ్య సిపిఎం జిల్లా కార్యదర్శిగా కొనసాగారు. విద్యార్థి, యువజన, రైతు రంగాలతోపాటు సిఐటియు జిల్లా కార్యదర్శిగా పని చేశారు. ఏజెన్సీ భూపోరాటంలోనూ. కొల్లేరు రైతుల పోరాటంలోనూ ప్రధాన పాత్ర నిర్వహించారు.

కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధం విధించినప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య, ఉద్దరాజు రామం వంటి నేతలతో కలిసి జైలు జీవితాన్ని గడిపారు. అలాగే 1974 మే 1న రైల్వే కార్మికుల చారిత్రాత్మక సమ్మె సందర్భంలో సమ్మెను బలపరిచినందుకు నరసాపురంలో అరెస్టు చేసి. రాజమండ్రి జైలుకు పంపారు. 1977-80 మధ్యలో చించినాడ భూ పోరాట సమయంలోనూ అరెస్టు చేసి జైలుకు పంపారు.

1953లో 25 ఏళ్ల వయస్సులోనే చించినాడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై 1965 వరకూ కొనసాగారు. 1967 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ కాలంలో సిపిఎం శాసనసభాపక్ష ఉపనాయకునిగా వ్యవహరించారు. 1970-72 మధ్యకాలంలో సిపిఎం శాసనసభాపక్ష నేతగా పని చేశారు. ఆర్‌ఎస్...ఎంఎల్‌ఏగా పని చేసిన కాలంలో ఇళ్ల స్థలాలు, వద్ధాప్య పింఛన్లు, డ్రెయినేజ్ సెస్ బిల్లు, తుపాను బాధితులు, చెరకు, బెల్లం రైతులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు సమస్యలు, మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు, నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు.

బి.వి.రాఘవులు సంతాపం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌ఎస్ మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు తెలిపారు. ఆయన మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయడంలో ఆయన కృషి అద్వితీయమని, దాదాపు ఎనిమిది దశాబ్దాలపాటు అనేక ఆటుపోట్లు, నిర్బంధాలు ఎదుర్కొని పశ్చిమగోదావరి జిల్లాలో ప్రజా ఉద్యమాలను, కమ్యూనిస్టు ఉద్యమాన్ని అభివృద్ధి చేసేందుకు చిట్టచివరి వరకూ కృషి చేశారని తెలిపారు. స్ఫూర్తివంతమైన ఆయన జీవితం యువతకు ఎంతో ఉత్తేజాన్నిస్తుందని తెలిపారు. ఆర్‌ఎస్ మరణం పట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి మధు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి ఉమామహేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ సంతాపం ప్రకటించి ఆర్‌ఎస్ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ఆర్‌ఎస్ మరణం కలచివేసింది: వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్టీ సీనియర్ నాయకులు, గొప్ప పోరాట యోధులు, పశ్చిమగోదావరి జిల్లా ప్రజల ప్రియతమ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ రైతు నాయకుడు అయిన రుద్రరాజు సత్యనారాయణ మృతి కలచివేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తన యావత్ జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశారన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం, శ్రామికవర్గ రాజ్యం కోసం ఆహర్నిశలూ కృషి చేశారన్నారు. ప్రజల కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాడారన్నారు. ఆర్‌ఎస్‌తో కలిసి తను రాష్ట్ర రైతు సంఘంలో అనేకేళ్లు కలిసి పనిచేసినట్లు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా రైతు ఉద్యమ నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పార్టీని విస్తరింపజేయటంలోనూ, కార్యకర్తలకు మనోధైర్యం కల్పించి నిలబెట్టడంలోనూ ఆర్‌ఎస్ దిట్ట అని అన్నారు. ఇటీవలే భీమవరంలో ఆయనను కలిసి పలకరించి వచ్చానన్నారు. ఆయన లేని లోటు పూడ్చ లేనిదని, ఆయన మృతి పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్నందున అంతిమ యాత్రకు హాజరుకాలేకపోతున్నందుకు చింతిస్తున్నానని పేర్కొన్నారు. ఆర్‌ఎస్ మృతిపట్ల తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

క్లబ్ త్రోలో స్వర్ణం, జూడోలో కాంస్యం

- 25 పతకాలతో 14వ స్థానంలో భారత్

కపిల్ పర్మార్ (జూడో)

పారిస్: 2024 పారా ఒలింపిక్స్‌లో భారత్ అంచనాలకు మించి రాణిస్తోంది. గురువారం భారత్‌కు ఒక్కో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు దక్కాయి. దీంతో 2024 పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 25కు చేరింది. ఈ క్రీడల చరిత్రలో భారత్‌కు అత్యధిక పతకాలు దక్కింది ఇక్కడే. గురువారం జరిగిన క్లబ్ త్రోలో ప్రణవ్ స్వర్ణ పతకం సాధించాడు. పురుషుల క్లబ్ త్రో (ఎఫ్-51)లో భారత అథ్లెట్ ప్రణవ్.. 34.92మీ. త్రో వేసి అగ్రస్థానంలో నిలిచాడు. దీంతో భారత్‌కు 5వ స్వర్ణ పతకాన్ని అందించాడు.

జూడోలో కాంస్యం...

జూడో పురుషుల 60 కిలోల జే1 విభాగంలో వరల్డ్ నంబర్ కపిల్ పర్మార్ కాంస్యం సాధించాడు. పారా ఒలింపిక్స్‌లో జూడోలో భారత్‌కిది తొలి పతకం కావడం విశేషం. కాంస్య పతక పోరులో కపిల్ 10-0తో బ్రెజిల్‌కు చెందిన ఎల్టిన్ డి ఒలివెరాను ఓడించాడు. అంతకుముందు సెమీ ఫైనల్స్‌లో 0-10 సయ్యద్ అబాది (ఇరాన్) చేతిలో ఓడాడు. భారత్ ఇప్పటివరకు 5 స్వర్ణాలు, 9 రజతాలు, 11 కాంస్యాలు సాధించింది. 2017లో బ్లైండ్ జూడో విభాగం గురించి తెలుసుకుని జూడోలోకి ప్రవేశించాడు. 2018లో జాతీయ ఛాంపియన్‌షిప్, బర్మింగ్‌హామ్‌లో జరిగిన 2019 కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణాలు సాధించాడు.

ఆర్చరీ మిక్స్‌డ్‌లో తృటిలో పతకం చేజారె..

ఆర్చరీ మిక్స్‌డ్ టీం విభాగంలో భారత్‌కు కేవలం ఒక పాయింట్ తేడాతో పతకం కోల్పోయింది. తొలి మూడు సెట్‌లు ముగిసేసరికి 4పాయింట్ల ఆధిక్యతలో నిలిచిన భారత ఆర్చర్లు.. చివరి సెట్‌లో 5 తక్కువ సాధించి స్లొవేని యా చేతిలో ఓటమిపాలయ్యారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలో భారత ఆర్చర్లు 4-5పాయింట్ల తేడాతో స్లొవేనియా చేతిలో ఓడారు. పూజ-హర్విందర్ సింగ్‌లతో కూడిన భారత మిక్స్‌డ్ రికర్వ్ టీమ్ 33-30, 29-34, 38-33, 29-34(4-5)తో ఓడారు. బుధవారం రాత్రి జరిగిన పురుషుల ఆర్చరీ రికర్వ్ విభాగంలో హరిందర్ సింగ్ స్వర్ణ పతకంతో సత్తా చాటాడు.

పతకాల పట్టిక

దేశం	స్వ	ర	కా	మొ
1. చైనా	64	51	31	146
2. బ్రిటన్	33	25	19	77
3. అమెరికా	26	29	14	69
4. నెదర్లాండ్స్	17	9	5	31
5. ఫ్రాన్స్	16	18	19	53
6. ఉక్రెయిన్	15	18	23	56
7. బ్రెజిల్	15	15	29	59
8. ఇటలీ	14	10	25	49
9. ఆస్ట్రేలియా	12	12	19	43
10. స్పెయిన్	7	9	18	34
15. ఇండియా	5	9	11	25

నోట్: స్వ:స్వర్ణం, ర:రజతం; కా:కాంస్యం; మొ:మొత్తం

టాప్‌సీడ్‌కు పెగూల చెక్

సెమీస్‌లో ముఛోవాతో ఢీ
యుఎస్ ఓపెన్



న్యూయార్క్: యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో పెను సంచలనం నమోదైంది. టాప్‌సీడ్, ఇగా స్వియాటెక్ అనూహ్యంగా క్వార్టర్‌ఫైనల్లోనే ఇంటిదారి పట్టింది. గురువారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో పెగూల 6-2, 6-4తో టాప్‌సీడ్, పోలండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్‌ను చిత్తుచేసింది. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో స్వియాటెక్ టాప్‌క్లాస్ ఆటను ప్రదర్శించలేకపోయింది.

సిన్నర్ కూడా..

పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లోకి టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ ప్రవేశించాడు. గురువారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో సిన్నర్ 6-2, 1-6, 6-1, 6-4తో 5వ సీడ్, రష్యాకు చెందిన మెద్వదెవ్‌ను ఓడించాడు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలో సిన్నర్ రెండోసెట్‌లో మినహా.. అద్భుతంగా రాణించాడు. శనివారం జరిగే తొలి సెమీస్‌లో సిన్నర్ 25వ సీడ్, బ్రిటన్‌కు చెందిన డ్రాపర్‌తో తలపడనున్నాడు.

సెమీఫైనల్స్...

పురుషులు	మహిళలు
సిన్నర్ × డ్రాపర్	నవార్రో × సబలెంకా
ఫ్రిట్జ్ × టఫీ	పెగూల × ముఛోవా

అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్ షో

- దులీప్ ట్రోఫీలో తొలి రోజు బౌలర్ల హవా..!
- ఇండియా-డి 164ఆలౌట్, ఇండియా-సి 91/4

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దులీప్ క్రికెట్ టోర్నీలో అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్ షో చేశారు. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో మెరిశారు. అనంతపురం ఆర్‌డిటి క్రీడా మైదానంలో దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. తొలి రోజు బౌలర్ల హవా నడిచింది. కొందరు స్టార్ ఆటగాళ్లు రెండంకెల పరుగులు కూడా చేయలేదు. టోర్నీలో భాగంగా మొదటి మ్యాచ్ ఇండియా డి, ఇండియా సి జట్ల మధ్య నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. పిచ్ బౌలర్లకు అనుకూలిస్తుందని తెలుసుకున్న ఇండియా సి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నారు. ఇండియా డి తొలి ఇన్నింగ్స్‌లో 48.3 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. బౌలర్లు విజయ్‌కుమార్ వైశాక్ 3, అన్షుల్ కాంబోజ్ 2, హిమాన్షు చౌహాన్ 2, మనవ్ సుతార్, హ్రితిక్ షోకీన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డి జట్టు ప్రధాన బ్యాటర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 16 బంతుల్లో ఒక బౌండరీ సాధించి కేవలం తొమ్మిది పరుగులు మాత్రమే చేసి వైశాక్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రికీ బుయీ 13 పరుగులు చేశారు. దేవదత్ పడిక్కల్ డకౌట్ అయ్యారు.

అక్షర్ మెరుపు ఇన్నింగ్స్

7వ నెంబర్ ఆటగాడిగా బరిలో దిగిన అక్షర్ పటేల్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అవకాశం దొరికినప్పుడల్లా బంతిని బౌండరీ, సిక్సర్‌గా మలిచారు. 118 బంతులు ఎదుర్కొని ఆరు ఫోర్లు, ఆరు సిక్సర్ల సహాయంతో 86 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచారు. అతనికి తోడుగా అర్షదీప్ సింగ్ 13 పరుగులు చేశారు. అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ తొమ్మిదవ వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

బ్యాటింగ్ చేస్తున్న అక్షర్ పటేల్

ఇండియా-సి ఎదురీత

ఇండియా-సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఎదురీదుతోంది. ఆటముగిసే సమయానికి 33 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 91 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ 19 బంతులు ఎదుర్కొని కేవలం ఐదు పరుగులు చేశారు. సాయి సుదర్శన్ ఏడు, రజిత్ పటీదార్ 13, ఆర్యన్ జుయల్ 12 పరుగులకు అవుటయ్యారు. కాగా బాబా ఇంద్రజిత్ 15, అభిషేక్ పోరెల్ 32 క్రీజ్‌లో ఉన్నారు. బౌలర్లలో హర్షిత్ రాణా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68